సంపుటం 18 సంచిక 89 రిజిస్టరు నెం. 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

3 - 4—1960 హైద్రాబాద్ ఆదివారం

సంపాదకుడు. ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

6 పేజీలు 10 నయాపైసలు

101231 101231

దక్షిణాఫ్రికాలోని ప్రస్తుత పరిస్థితి

కేప్ టౌన్, ఏప్రిల్ 2: అనేకవేలమంది ఆఫ్రికన్లు న్యాంగా మున్నగు కోట్లనుండి బయలుదేరి కేప్ టౌన్ రాబోగా పోలీసులు అటకాయించి వెనక్కు పంపించివేశారు. జాతివిచక్షణ ఫలితంగా 11 రోజులుగాగల తీవ్ర అశాంతి, ఉద్రిక్త వాతావరణం యింకా అలాగేఉన్నట్లు పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు. వందలాది ఆఫ్రికన్లు అనుమతిపత్రాల వ్యతిరేకోద్యమంలో పాల్గొంటున్నారు. ఇది ఆంతరంగిక వ్యవహారం గనుక కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశం చర్చించడానికి వీలులేదని న్యూజీలాండ్ ప్రధాని ప్రకటనను ఖండిస్తూ దక్షిణాఫ్రికా ప్రధాని డా॥ వెర్వోర్డు నేడుపార్లమెంట్ లో అన్నాడు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వపై ఖరిపై తీవ్రవిమర్శలు

బొంబాయి, ఏప్రిల్ 2: దక్షిణాఫ్రికా జాతివిచక్షణ విధానంపై భద్రతా మండలి తీర్మానమువలన ఆదేశం సమితి చార్టర్ ను గౌరవించేటట్లు ప్రపంచ ప్రజాభిప్రాయం క్రోడీకరించబడిందని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ యిక్కడొక బహిరంగసభలో అన్నారు. దక్షిణాఫ్రికా జాతివెలి విధానం "బాలతప్పు, అమలు జరిగేదికాదు" అని బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ నేడు ఇంగ్లండ్ లో అన్నారు. బర్మా పార్లమెంటు నేడు రంగూన్ లో దక్షిణాఫ్రికా హింసాకాండకు తీవ్రవిచారాన్ని వెలిబుచ్చుతూ తీర్మానం చేసింది.

రాష్ట్రంలో మంచిరకం ముడిఇనుమున్నా ఉక్కుఫ్యాక్టరీ లేదు



ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ పోస్టాఫీసులో బహుమతి బాండును రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ కొంటున్నారు. ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య రాష్ట్రంలో యీ పథకానికి ఏప్రిల్ 1న ప్రారంభోత్సవం జరిపారు.

కేంద్ర ప్రభుత్వ ధృక్పథంపై శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి విమర్శ

ఇకముందైనా అన్యాయం జరుగకుండా తగుశ్రద్ధ

రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తల్ని ఆకర్షించడానికి వివిధ సౌలభ్యాల కల్పన

మద్రాసు, ఏప్రిల్ 2

ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నేడిక్కడ ఆంధ్ర వాణిజ్య మండలి తన గౌరవార్థం ఏర్పాటుచేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ కు పారిశ్రామిక వేత్తల్ని ఆకర్షించడానికి ప్రభుత్వం అనేక సౌలభ్యాల్ని కల్పిస్తున్నదన్నారు.

ఈ సౌలభ్యాలలో విద్యుచ్ఛక్తి, నీటి పన్నుల తగ్గింపు, అమ్మకంపన్ను తగ్గింపు చేరి ఉంటాయన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ యింతవరకూ వ్యవసాయాభివృద్ధిపట్ల కేంద్రీకరించి పారిశ్రామికాభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని ఆయనన్నారు. అయితే పారిశ్రామికీకరణం లేనిదే ఆర్థికాభ్యున్నతి సాధ్యం కాదని యిప్పుడు గుర్తించబడింది.

దేశ పారిశ్రామిక ప్రణాళికలలో ఆంధ్రను చేర్చాలని కేంద్రాన్ని ఒత్తిడి చేసి తృతీయ ప్రణాళికా కాలంలో యీ అసమానతల్ని తొలగించుకోడానికి కృతనిశ్చయులమైనామన్నారు.

తీవ్ర ప్రతిబంధకం

నీటి పారుదల పథకాల్ని రాష్ట్ర పద్దులో చేర్చడం పారిశ్రామికీకరణపై ఆంధ్రప్రభుత్వం శ్రద్ధవహించలేక పోవడానికి ఒక కారణమని ఆయనన్నారు. మిగతా రాష్ట్రాలన్నిటిలో నీటి పారుదల ప్రాజక్టులు కేంద్ర పద్దులోఉన్నవి. నాగార్జునసాగర్ తదితర మేజర్ ఇరిగేషన్ ప్రాజక్టుల్ని తృతీయ ప్రణాళికలో కేంద్ర రంగంలో చేర్చాలని తన ప్రభుత్వం ఒత్తిడి తెస్తుందన్నారు.

కేంద్రదృక్పథం మారాలి

ప్రస్తుతం కేంద్రప్రభుత్వం పరిశ్రమల స్థాపన నిర్ణయానికి ముడిసరకుల లభ్యిగమనించడంలేదని ఆయనన్నారు. ఆంధ్రలో ముడిఇనుము మిగిలినచోట్ల లభించేదానికంటె ఎక్కువ. ఫెర్రస్ ఉన్నది లభించినా మూడు ఉక్కుఫ్యాక్టరీలూ యితరరాష్ట్రాలలో నెలకొల్పబడినవన్నారు.

దేశాన్ని పారిశ్రామికమండలాలుగా విభజించి వివిధ ప్రాంతాల సహజసంపదల దృష్ట్యా పరిశ్రమల్ని సక్రమపద్ధతిలో నెలకొల్పాలన్నారు. కొత్తపరిశ్రమల్ని నెలకొల్పేవిషయమై నిర్ణయాల్ని రైలు కోసేముందు అన్ని రాష్ట్రాల పారిశ్రామిక మంత్రుల్ని సంప్రతించాలని కూడ ఆయన కేంద్రాన్ని కోరారు.

నిద్రకాదు, ఆలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

సమాజాభివృద్ధి శాఖ ఉపమంత్రి సభలో నిద్రపోతున్నారని శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ (సోషలిస్టు) నేడు లోకసభలో డిప్యూటీ స్పీకర్ కు ఫిర్యాదు చేశారు.

సభ సమాజాభివృద్ధి శాఖ బడ్జెట్ డిమాండ్ల పై చర్చ జరుగుతున్నప్పుడిది జరిగింది.

ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వెంటనే లేచి "నేను నిద్రించడం లేదండి, ఆలోచిస్తున్నాను అంతే" అన్నారు.

ఒకసభ్యుడు: అదికేంద్రీకరణ డిప్యూటీ స్పీకర్ హనుకుంసింగ్: "తాను నిద్రిస్తున్నట్లు కనబడని విధంగా ఆయన ఆలోచిస్తారని ఆశిస్తున్నాను".

4 సహకార చక్కెర ఫ్యాక్టరీలు

రు. 82 లక్షలు అదనముగా మంజూరు

హైద్రాబాదు, ఏప్రిల్ 2

ద్వితీయ ప్రణాళికా కాలంలో స్థాపించుటకు ఉద్దేశింపబడ్డ 4 సహకార చక్కెర ఫ్యాక్టరీలు నిర్లక్ష్యకాలములో పూర్తిఅగుటకువీలుగా రాష్ట్రప్రభుత్వం అదనంగా రు. 82 లక్షలను ఈయేడు మంజూరుచేసింది. ఈ అదనపు మొత్తంతోకలిపి 4 ఫ్యాక్టరీలలో ఒక్కొక్కదానికి ప్రభుత్వ సహాయం రు. 20 లక్షలైనది.

తొలి ప్రాధాన్య మివ్వబడిన ఆముదాలవలసన, చోడవరంఫ్యాక్టరీలు1961 జనవరి1న పాలకొల్లు, చిత్తూరు ఫ్యాక్టరీలు 1961 అక్టోబర్ 1 నాటికి ఉత్పత్తిని ప్రారంభించగలవు.

ఈ ఫ్యాక్టరీలు ఒక్కొక్కటి ఏటా 15 వేల టన్నుల చక్కెరను ఉత్పత్తి చేయగలవు.

హైద్రాబాద్ మాంసం దుఖాణదార్ల 'సమ్మె'

హైద్రాబాద్, ఏప్రిల్ 2

ప్రతి మేకపైన కోసేముందు పరిశీలన ఫీజు విధించడానికి హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయించినందుకు నిరసనగా రెండురోజులనుండి హైద్రాబాద్ లోని మాంసం దుఖాణాలన్నీ మూసివేయబడినవి. ఆ పన్ను తమపై చాల భారం వేస్తుందని సమ్మె చేస్తున్న దుఖాణదార్లంటున్నారు.

టంగుటూరులో జరిగిన పశువుల ప్రదర్శనంలో ఉత్తమ పశువులకు బహుమతు లిచ్చేముందు సమావేశంలో రాష్ట్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం.

జనాభా లెక్కల సేకరణకై ప్రాతిపదిక కృషి ప్రారంభం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, జనాభా వ్యవహారాల అధికారి శ్రీ చంద్రశేఖర్ల వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్ అంతటా గృహాలకు నంబర్లువేయడం, గృహాలజాబితాలు తయారుచేసే కార్యక్రమం నిన్నటినుండి ప్రారంభింపబడింది. 1961 జనాభా లెక్కలనమోదుకై యీకార్యక్రమం ప్రాతిపదికచర్యగా చేపట్టారు. మే నెలాఖరుకు యీకార్యక్రమం పూర్తి అవుతుందని యీ వేళ విలేఖరుల గోష్ఠిలో జనాభా వ్యవహారాల సూపరింటెండెంటు శ్రీ ఎ. చంద్రశేఖర్ పేర్కొన్నారు.

ఈసందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఒకసందేశమిస్తూ జనాభాలెక్కల సేకరణకు అనువుగా ఇండ్ల నంబర్లు, జాబితాల ఏర్పాటు వల్ల మున్సిపాల్టీలకు పంచాయతీలకు కూడా ఎంతో సౌకర్యం కాగలదన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాల్టీలు పంచాయతీలు పాల్గొని సరైన నంబర్లు- జాబితాలు తయారుచేసి తాము గర్వించగలిగేట్లు పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు.

మొత్తం రాష్ట్రమంతా జనాభా లెక్కలతయ్యారీకి అనుగుణంగా ఎన్యూమరేటర్ల బ్లాకులుగా విభజింపబడుతుంది. ఈపని జూన్ లో చేపట్టబడి జులైలో పూర్తవుతుంది. రాష్ట్రంలో జనాభాలెక్కల సేకరణకై 55 వేల మంది ఎన్యూమరేటర్లు 11 వేలమంది సూపర్వయిజర్లు అవసరమౌతారని సెన్సస్ సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. ఒక్కొక్క ఎన్యూమరేటర్ గ్రామాల్లో 750 మందికిగాను, పట్టణంలో 600 మందికిగాను ఏర్పాటవుతారు.

వీరందరికి ఆగస్టునుండి డిసెంబరు వరకు శిక్షణనిస్తారు. వీరికి అనుభవపూర్వక శిక్షణ జనవరి (1961)లో ఇస్తారు. ఫిబ్రవరినుండి అసలుజనాభా లెక్కలసేకరణ సాగుతుంది.

రాష్ట్రంలోని ఏజన్సీ ప్రాంతాల్లో- కొండజాతి నివాస ప్రాంతాల్లో- జనాభా లెక్కల సేకరణకై ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతాయి.

జనాభా లెక్కల్లో నమోదైన ప్రతివ్యక్తి వివరాలను వ్రాయడానికి వీలుగా 46890200 పత్రాలు సిద్ధపరుస్తారు. గత జనాభా లెక్కల ప్రకారం ఆంధ్ర-తెలంగాణ ప్రాంతాల జనాభా 3.5 కోట్లు, ఇప్పుడు4న్నరకోట్లపై బడి అంచనాకుఏర్పాట్లుజరుగుతున్నాయి.

ఇళ్ళు లేనివారి జనాభా - బిడుకులు మున్నగువారు- తయారు చేయడానికి ప్రత్యేక విధానం అవలంబించబడుతుందట.

"సెన్సస్" అనే పదం రోమన్ సామ్రాజ్యకాలంలోనే వాడుకలోకి వచ్చింది. ఆరోజుల్లో పన్నులు, సైన్యం, కాయకష్టం మున్నగునవి అంచనాకట్టేందుకు జనాభాలెక్కలు సేకరించబడేవి. భారతదేశంలో కూడ అశోకుని కాలంనాడే జనాభా లెక్కలు ఉన్నట్లు తార్కాణాలు కనిపించాయి. అయితే నవీనార్థంలో జనాభా లెక్కలు 1872 లో ప్రథమంగా సేకరించబడ్డాయి. 1961 లో జరిగే జనాభా లెక్కల సేకరణ మొత్తానికి 10 వది, స్వాతంత్ర్యానంతరం రెండోది.

దక్షిణాఫ్రికా తనజాతి విచక్షణ విధానాల్ని వదులుకోవాలి

భద్రతాసమితిలో ఆఫ్రేషియా తీర్మానం ఆమోదం: అవసరచర్చలకు హామర్షెల్డ్ కు ఆదేశం

న్యూయార్క్, ఏప్రిల్ 2

జాతి విచక్షణా విధానాన్ని వెలిపద్ధతినీ దక్షిణాఫ్రికాలో రద్దుపరచవలసిందిగా అక్కడి ప్రభుత్వాన్ని కోరుతూ ఐక్యరాజ్య సమితికి చెందిన భద్రతాసమితి గతరాత్రి ఆఫ్రేషియా రాజ్యాల తీర్మానాన్ని ఆమోదించింది. దక్షిణాఫ్రికా ప్రభుత్వముతో మంతనాలు జరపాల్సిందిగా సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ షెల్డుకు ఆదేశం ఇవ్వబడింది కూడా.

ఆఫ్రేషియా రాజ్యాల తీర్మానం గతరాత్రి ఓటింగ్ తీసుకున్నప్పుడు 11 రాజ్యాల భద్రతాసమితిలో తీర్మానాన్ని ఎవరూ వ్యతిరేకించలేదు గాని బ్రిటన్, ఫ్రాన్స్‌లు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

దక్షిణాఫ్రికాలో ఐక్యరాజ్యసమితి ఛార్టరు సిద్ధాంతాలను అమలుపరిచే ఏర్పాట్లు జరిపి అవసరమనుకున్నప్పుడు భద్రతాసమితికి నివేదించాల్సిందిగా హామర్ షెల్డును యీతీర్మానంద్వారా కోరడము జరిగింది. దక్షిణాఫ్రికా కల్లోలాలపట్ల విచారము వెల్లడిస్తూ అవి అంతర్జాతీయ కలవరానికి దారితీశాయని భద్రతాసమితి ఆమోదించిన తీర్మానములో పేర్కొనబడింది.

సమానత్వ ప్రాతిపదికపై జాతి సౌహార్దాన్ని అమలు పరచాల్సిందిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడిందికూడా.

దక్షిణాఫ్రికా ప్రతినిధి బ్రాండ్ ఫేరీ తిరిగి సమితి సమావేశము అయినందుకు ఆహ్వేపణ తెలుపుతూ తమ దేశములో సంఘటనలపై ఏ తీర్మానం చేయబడినా తమ ప్రభుత్వము తీవ్రముగా పరిగణించగలదన్నాడు తమ దేశములో జరిగిన సంఘటనలపైననే యీ విధముగా భద్రతాసమితి చర్చ జరపడము విచిత్రముగా ఉందనీ ఇలాంటి సంఘటనలు ఇతర దేశాల్లో జరిగినప్పుడెందుకు చర్చలు జరుపలేదనీ ఫేరీ ప్రశ్నించాడు. ఇతర దేశాల్లో సాగిన సంఘటనలపై కూడా సమితి దక్షిణాఫ్రికా భద్రతాసమితికి నివేదిస్తేచర్చలు పూనుకుంటారా అనికూడా ఆతడు ప్రశ్నించాడు.

అమెరికా ప్రతినిధి పాట్రికాబట్ లాడ్జు తీర్మానాన్ని దృఢంగా బలపరుస్తూ తీర్మానాంశం రెండు వాతావరణాల మధ్య వంతెనగా పనికివస్తుందేగానిగోడనిర్మించినట్లుగా లేదన్నాడు. భద్రతాసమితిలో వెల్లడించబడిన బాధ్యతాయుత అభిప్రాయాలకు యీ తీర్మానము ప్రాతిపదిక పూర్వకముగా ఉందని లాడ్జు అభిప్రాయము వెల్లడించాడు. అందరికీ భద్రత లభించాలన్న లక్ష్యము అమెరికాకు ఉన్నందున సమితి లక్ష్యాల్ని సాధించాలన్న దృష్టి ఉన్నందున దక్షిణాఫ్రికా సంఘటనలు అమెరికాకు తీవ్రసంతాపకరముగా ఉన్నాయని లాడ్జు పేర్కొన్నాడు.

భారత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికా విధానాలు శాంతికి భంగకరంగా ఉన్నాయనీ పోనీ భగవంతుని ముఖము చూసైనా సమితి ఛార్టరుకు అనుగుణముగావిధానాల్లో మార్పులు తీసుకురావడము అవసరమనీ అన్నారు. భద్రతాసమితి చర్యలను వ్యతిరేకిస్తూ ప్రధానసమస్యలపై న్యాయకారణాలను సాకుగా చూపుతూ ప్రవర్తించక మానవహక్కులు ఉన్నత సంప్రదాయాలపట్ల తమ చరిత్రను శ్రద్ధయందుంచుకొని వ్యవహరించాల్సిందిగా ఆయనబ్రిటన్, ఫ్రాన్స్‌లకుకూడా విజ్ఞప్తి చేశారు. దక్షిణాఫ్రికా హింసాకాండ వార్తలు సమితి దృష్టికి తేవడము అవసరమైందన్నారు.

భద్రతాసమితి చర్చల్లో ఓటింగ్ హక్కులేకుండా ఇండియా, పాకిస్తాన్, ఘనా, గినియా, ఇథియోపియాలు పాల్గొన్నాయి.

భద్రతాసమితి గతరాత్రి ఆమోదించిన తీర్మానాన్ని ఈక్వెడార్ ప్రతిపాదించింది ఈతీర్మానాన్ని క్యుమింగ్ టాంగ్ చైనాకూడా బలపరిచింది.

హామర్షెల్డ్ కృషి ప్రారంభం

ఈ తీర్మానాన్ని అనుసరించి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ షెల్డు తన పనిని నేడే ప్రారంభించాడు. మొట్ట మొదటగా ఆయన దక్షిణాఫ్రికాప్రతినిధి బ్రాండ్ ఫేరీను చర్చలకు ఆహ్వానించాడు బహుశా ఆతడు తక్షణమే దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో చర్చలకు పూనుకోక పోవచ్చు.

రాత్రి చర్చలతర్వాత బ్రిటన్‌గాని ఫ్రాన్స్‌గాని వీటోహక్కు వినియోగిస్తారేమోనని చాలమంది అనుమానించారు అలా జరుగకపోవడం గొప్ప విజయమని ఆఫ్రేషియా ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు. సమావేశంనుండి బయటికివస్తూ డా॥ ఆఫ్రికా ప్రతినిధివర్గములో ఎవ్వరూ ఏమీ వ్యాఖ్యానించలేదు.

భారతప్రతినిధి శ్రీ ఝా వ్యాఖ్యానిస్తూ ఈతీర్మానాన్నిబట్టి దక్షిణాఫ్రికా వ్యవహరిస్తే దాని గౌరవము పెరుగుతుందనీ తామంతా అభినందిస్తామనీ అన్నారు. అయినా ఇక తగు మార్పు సంభవించేవరకూ ఊరుకోబోమని కూడా ఆయనఅన్నారు. బ్రిటన్ ఫ్రాన్స్‌లు వ్యతిరేకంగా ఓటుచేయనందుకే సంతోషిస్తున్నామన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ అధ్యక్ష పదవి

రాజకీయాలకతీతమా కాదా అని లోకసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ప్రభుత్వ అధీన పదవిలో ఉంటున్న యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ అధ్యక్షుడు రాజకీయ వివాదాల్లో పాల్గొనవచ్చునా అన్న సమస్య నేడు లోకసభలో పొడసూపినప్పుడువిద్యామంత్రి డా॥ శ్రీ మాలి ఆ పదవి ప్రభుత్వోద్యోగంవంటిదికాదు కాబట్టి ప్రభుత్వోద్యోగికి గల నిబంధనలు వర్తించవనీ ఏమైనప్పటికీ ఇటువంటి వ్యవహారాలలో సత్సంప్రదాయాలేర్పడడం మంచిదనీ వివరించారు.

శ్రీ ఎన్. ఆర్. ఎం. స్వామిప్రశ్నకు జవాబిస్తూ డా॥ శ్రీ మాలి యూనివర్సిటీగ్రాంట్స్ కమీషన్ అధ్యక్షుడు పోవాదేశంలో ఉన్న పదవుల్లో ఒకటి అనీ అందువల్ల ఈ హోదాకు సంబంధించి నిబంధనలు తయారుచేసేకన్న సత్సంప్రదాయాలు అనుసరించడం ఏర్పాటు చేయడం ఉత్తమమనీ పేర్కొన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ప్రస్తుతాధ్యక్షుడు (శ్రీ సి. డి. దేశముఖ్) నెలకు 3 వేలు జీతంతోపాటు రు. 1200 పెన్షన్ కూడా పొందుతున్నారనీ ఆయన పర్యటనకు వెళుతే దినానికి రు. 20 భత్యం లభిస్తుందనీ జ్ఞాపకాన్ని బట్టి చెబుతున్నానుకనుక యీఅంశాల్లో ఏమైనా తేడాలుంటే ఉండవచ్చుననీ శ్రీ రఘునాథసింగ్ వేసిన ప్రశ్నకు డా॥ శ్రీ మాలి జవాబుగా వివరించారు. ఎ. ఎం. తరీఖ్ ఒక ప్రశ్న వేస్తూ కమిషన్ అధ్యక్షుడు స్వతంత్ర పార్టీ సమావేశంలో ప్రసంగిస్తే చర్య తీసుకుంటారా అన్నారు. స్పీకర్ శ్రీ అయ్యంగార్ సభ్యులు నిబంధనలు తయారు చేయాలంటున్నారని పేర్కొన్నారు.

అభివృద్ధి పథంలో మార్గదర్శకత్వం

ఇటీవల స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రేషియా దేశాలకు ఇండియా వహిస్తున్నదని నాసర్

నంగల్, ఏప్రిల్ 2

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ నేడిక్కడ భాక్రా-నంగల్ ప్రాజక్టును మూడు గంటలపాటు సందర్శించారు. ఆ తరువాత అక్కడి కార్మికులనుద్దేశించి ప్రసంగిస్తూ స్వతంత్ర విధానాన్ని అవలంబిస్తూనే దేశాభివృద్ధికి శ్రమిస్తున్న భారతదేశంనుండి నేర్చుకోవాలని ఆసియా, ఆఫ్రికాలలో కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన దేశాలు ఆతృత పడుతున్నాయన్నారు. "మీరిక్కడ చేస్తున్నకృషి మీకేగాక యీ దేశాలన్నిటికీ ప్రయోజనాన్ని కలిగిస్తుంది" అని ఆయనన్నారు.

ఇండో-చైనా సరిహద్దు వివాద పరిష్కారం

నాసర్ విలేఖరులతో ముచ్చటిస్తూ యీనెలలో చైనాప్రధాని చౌ. ఎన్ లై భారతదేశంవచ్చినప్పుడు ఉభయదేశాల సరిహద్దు వివాదానికి స్వస్తి చెప్పడం జరగగలదని తానాశిస్తున్నానన్నారు. బాండుంగ్ మహాసభ ఆశయాల్ని అమలుజరిపి యిట్టినమస్యల్ని పరిష్కరించుకోవాలన్నారు.

నెహ్రూకు ప్రతిపక్ష ఎం.పి.ల విజ్ఞప్తి

చౌఎన్ లైతో చర్చలు జరిపేటప్పుడు సరిహద్దు వివాదంపై భారతదేశ వైఖరిని సడలించరాదని నెహ్రూను కోరడానికి కమ్యూనిస్టులు మినహా లోకసభలోని యితర ప్రతిపక్ష సభ్యులు నిర్ణయించుకొన్నారు. వివిధ పార్టీల ప్రతినిధులు సమావేశమై నెహ్రూకు సోమవారం యిచ్చేలేఖ ప్రతిని ఖరారు చేశారు.

డర్బానులో కాల్పులు: ముగ్గురాఫ్రికన్ల మృతి

దక్షిణాఫ్రికాలో అత్యవసర పరిస్థితి విస్తరింపు

డర్బాన్, ఏప్రిల్ 2

డర్బాన్ నగరపు రోడ్లమీద గుమిగూడిన ఆఫ్రికన్లపై నిన్న తిరిగి దక్షిణాఫ్రికా పోలీసులు కాల్పులు జరుపగా ముగ్గురు చనిపోయారు, మరో ముగ్గురు గాయపడ్డారు చనిపోయిన వారిలో ఒక మహిళ కూడా ఉంది.

డర్బాన్‌లో తెల్లజాతివారు నివసించే ప్రాంతపు రాజమార్గంలోనే నిన్న యీ కాల్పులు జరిగాయి.

దక్షిణాఫ్రికాలోని మరో 31 మెజిస్టీరియల్ జిల్లాలలో ప్రభుత్వం గత రాత్రి అత్యవసర పరిస్థితిని కూడా ప్రకటించింది.

ఫ్రాన్సులోని ఘానా రాయబారి ఉపసంహరణ

సహారాలో రెండోసారి అణు ప్రయోగం జరిపినందుకు నిరసన సూచకంగా

ఆక్రా, ఏప్రిల్ 2

ఫ్రాన్సు నిన్న రెండో సారి సహారాలో అణు ప్రయోగం చేసినందుకు నిరసనగా ఘానా ప్యారిస్‌నుండి తమ రాయబారిని ఉపసంహరించుకొంటామని ప్రకటించినది.

అయితే రాజ్య సంబంధాలు తెగతెంపులు కావనీ, ఒక ప్రతినిధి ప్యారిస్ లో ఉంటాడనీ ఫ్రాన్సురాయబారిని పిలిచి విదేశాంగ మంత్రి అలో అడి తెప్పారు.

అనేక కొత్త రకాల సరకులు
ఉలన్‌సూటింగ్, ట్వీడ్, గ్యాబర్డిన్, వర్‌స్టెడ్, రేయాన్, షార్క్‌స్కిన్, బుష్‌షర్టింగ్, సిల్కుషర్టింగ్,
స్టాకిస్టు:- బన్నుమిల్ క్లాథ్
ఆర్. పెంటోజ, క్లాథ్‌మర్చంట్
పత్తర్‌గట్టి రోడ్ (ఫోన్: 4769) హైదరాబాద్.

పెండ్లిండ్లకు మరియు శుభకార్యములకు క్రొత్త సరుకులు
బనారసు, బెంగ్లూరు, ధర్మావరం, కంచి, పట్టుచీరలు మరియు, గర్వాల, గుంటూరు, కోయంబత్తూరు మొదలగు ప్రాంతముల. మరియు మిల్లు బన్నే, మెట్టూరు బట్టలు దొరుకును.
ESTD:1914
KR Kolla Ramaiah Merchant PHONE:4207
కెంచె రాజయ్య సిల్కు మరియు చేనత బట్టల దుకాణం
కోఠి, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (ఆ.ప్ర)

1961 జనాభాలెక్కల సేకరణ

నిర్ణీత గ్రామాలలో సర్వే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

1961వ సంవత్సరపు జనాభా లెక్కల సేకరణ కార్యక్రమంలో భాగంగా దేశం మొత్తంలో 500 గ్రామాలలో ఆర్థిక, సాంఘిక సర్వేలు జరుపబడ్తాయి. గ్రామాలలో ఆర్థిక, సాంఘిక సర్వేలు జరుపబడుతాయి. గ్రామాల తీరుతెన్నులూ, అక్కడి ప్రజల ఆచార వ్యవహారాలు తెలుసుకోడానికి యీ సర్వే ఉద్దేశించబడింది. వ్యక్తియొక్క నివాసపు గడువు, మతం, వారసత్వం, ఆస్తి, ఋణాలు, వివాహం, విద్య, ఆహారం, ఫర్నీచరు, ఆభరణాలు, వాడకం వస్తువులు పరిశ్రమ మొదలయినవాటికి సంబంధించిన సమాచారం సేకరించబడుతుంది. ప్రశ్నావళి రెండవ భాగంలో గ్రామం యొక్క భౌగోళిక స్వరూపం, స్థలపురాణం, గృహాల వర్ణన, సమీపంలోగల రైలుస్టేషను, బస్సు మార్గాలు తంతి తపాల కార్యాలయాల నుంచి గల దూరం, మత సంబంధమయిన ఆచారాలు, పండుగలు, పాఠశాలలు, సాంఘిక వినోద కేంద్రాలు, సహకార సంఘాలు మొదలయిన వాటి సమాచారం వుంటుంది.

జనాభాలెక్కల కార్యకలాపాలు 1961 ఫిబ్రవరి 10 నుంచి ప్రారంభమై మార్చి 9వ తేదీతో పూర్తిఅవుతాయి. చివరి మూడురోజులు సేకరించినసమాచారాన్ని సరిచూచుకోడానికి ప్రత్యేకించ బడతాయి.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ నుంచి బియ్యం కొనుగోలు

క్రయధనం వినియోగానికి ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఈజిప్టు భారతదేశానికి విక్రయించతలపెట్టిన ఒక లక్షటన్నుల బియ్యం అమ్మకంద్వారాలభించే సుమారు నాల్గు కోట్ల రూపాయలను వినియోగించుకోడానికి భారత ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖకూ, కెయిరోలోని ఎం. ఐ. ఎస్. ఆర్. విదేశ వాణిజ్య సంస్థకూ ఒప్పందం కుదిరింది.

ఆ ఒప్పందం మేరకు పైనపేర్కొన్న రంపెని భారతదేశం నుంచి తేయాకునూ, జనపనార ఉత్పత్తులను ఖరీదు చేయడానికి చెరొకదానికి ఒక్కొక్క కోటిరూపాయలను వినియోగిస్తుంది. మరొక కోటి రూపాయలను సంప్రదాయ సిద్ధంకాని సరుకులను ఖరీదు చేయడానికి. మరొక కోటి రూపాయలను ప్రభుత్వ కొనుగోళ్ళకూ వినియోగిస్తుంది. ప్రభుత్వ కొనుగోళ్ళు మాత్రం అరునెలలలోగా జరుగకపోతే ఆ మొత్తాన్నికూడ సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధికారులు తేయాకునూ, జనపనార ఉత్పత్తులనూ ఖరీదు చేయడానికి వినియోగిస్తారు. మామూలుగా ఖరీదుచేసే సరుకులకు అదనంగా వీటిని 12 మాసాల గడువులో ఖరీదు చేస్తారు. భారతదేశానికి బియ్యం సరఫరా 1960 ఏప్రిల్‌లో ప్రారంభమై 1960 జూలైలో పూర్తవుతుంది.

ఆంధ్రప్రదేశ్
హైద్రాబాద్
యొక్క అనేక
మంత్రులు, కార్యదర్శులు, జడ్జీలు, మొహతేమీములు, సెషన్స్ జడ్జీలు, కమీషనర్లు, కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, మున్సిఫ్‌లు, మేజిస్ట్రేట్‌లు, తహసీల్దార్లు, సివిల్ సర్జన్‌లు, కంటి సర్జన్‌లు, మెడికల్ ఆఫీసర్లు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, కాలేజీ ప్రిన్సిపాలులు మరియు విద్యార్థులే.
కాక
దేశపు వ్యాపార వృత్తిగలవారు, మరి ఇతరులు కూడా
డాక్టర్
ఎస్. ఎమ్. లుఖ్మాన్
(కంటి చికిత్సా ప్రవీణులు)
యొక్క లాభకర సేవ, అనుభవములను ప్రశంసించినారు. మీరును మీ కంటియొక్క శక్తిని పరీక్షించుకొనుటకు, పై డాక్టర్‌గారి సలహా పొందుటకు యీ క్రింది అడ్రసుకువచ్చి సంప్రదించగలరు.
మేనేజర్ - షోరూం కాఛానా
హెడ్ఆఫీసు :
జనతా ఆప్టిషియన్స్
టెలిఫోన్ నెం: 6141
మురళీధర్ బిల్డింగ్ లైన్,
నిజాంపాలెస్ రోడ్,
లక్ష్మీ మెట్ స్టేట్‌లో పంపు ఎదుట
బ్రాంచి ఆఫీసు- పాత షోరూం
సుల్తాన్ బజార్,
ఫోన్ నెం: 5277.
హైదరాబాద్-(2)

శార్వరి సం॥ చైత్ర శు॥ సప్తమి
రా 11-23 మృగశిర ఉ 7-12
సా వ 4-37 మొ: 6-25 వరకు
(శాలివాహన శకము: 14-1-1882)
1960 ఏప్రిల్ 3 ఆదివారము

శార్వరి సం॥ చైత్ర శు॥ అష్టమి
రా 1-42 ఆర్ద్ర ఉ 10-7
రా వ 11-29 మొ: 1-16 వరకు
(శాలివాహనశకము: 15-1-1882)
1960 ఏప్రిల్ 4 సోమవారము

"అప్పటికి దోచినట్టులు
దప్పకుండ నవవుతో
ధృతి గల్గి కార్యంబు
నడవు నతడు ప్రాప్త
కాలజ్ఞాఖ్యు నట్లపోలె
బరమ సంశయ
మయ్యెడు బ్రదుకు
గాంచు."
-భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 3280
1960 ఏప్రిల్ 3
ఆదివారము

మన విద్యాభివృద్ధి ప్రణాళికలు

పత్రికలలో ప్రకటితమైన ఒక వార్తప్రకారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ యీ ఆర్థిక సంవత్సరానికి విద్యాభివృద్ధి ప్రణాళికల అమలుకొరకు కేటాయించిన మొత్తముల వివరాలు కొన్ని ప్రకటితమైనవి. ఈ వివరాలు ప్రోత్సాహకరముగా నున్నవి. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విద్యాశాఖ పద్దుమీద జరిగిన చర్చకు సమాధానము యిచ్చుచు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు గారు గత సంవత్సరము రాష్ట్రములో జరిగిన విద్యాభివృద్ధిని సమర్థవంతముగా సమీక్షించియున్నారు. ఈ సమీక్ష జరిగిన పనితో పాటు యికముందు జరుగవలసిన పనినిగూడ చక్కగా సూచించుచున్నది.

మన విద్యా విధానములో చేయబడిన సంస్కరణల ఫలితముగా సెకండరీ విద్య పూర్తియగు వరకు పన్నెండు తరగతులు కావలసియుండును. తరువాత మూడు సంవత్సరాల డిగ్రీకోర్సులో ప్రవేశించుటజరుగవలెను. పూర్వపద్ధతి ప్రకారము సెకండరీవిద్య పదకొండు తరగతులు మాత్రమే. ఇందువలన విద్యారంగములో కొంత కాలమువరకు ఒక ద్వంద్వవిధానము అనివార్యమగు చున్నది. సాధ్యమైనంత త్వరగా, యీ ద్వంద్వ విధానమునకు స్వస్తి చెప్పవలసియుండును. ఇందుకొరకు అన్ని ఉన్నతపాఠశాలలలోను పన్నెండు తరగతుల పాఠ్య ప్రణాళికలను అమలు చేయవలసి యుండును. బేసిక్ విద్యావిధానము ఆమోదించబడినందువలన మన ప్రాథమిక పాఠశాలలను యిందుకు అనుగుణముగా రూపొందించవలసి యుండును. నిర్బంధ ప్రాథమిక విద్యను అమలుచేయుటకు నిర్ణయించిన గడువు సమీపించుచున్నందున వీని సంఖ్యను అందుకు అనుగుణముగా పెంచవలసి యుండును. మనవిద్యాశాఖ యీ సమస్యలను గమనించి, ముందుకు అడుగువేయుచుండుట ప్రశంసనీయము.

మన విద్యా ప్రమాణాలను అభివృద్ధిచేయవలసిన ఆవశ్యకత సర్వత్ర గుర్తించబడినది. ఈ మధ్య మెట్రికులేషన్ పరీక్షలలో అనుత్తీర్ణుల సంఖ్యా బాహుళ్య సమస్యను పరిశీలించుటకు నియమింపబడిన సంఘము కొన్ని సూచనలు గావించినది. ఆసూచనలను ప్రభుత్వము అంగీకరించి, అమలు చేయదలచుట సంతోషకరము. విద్యాప్రమాణాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధను తీసికొనక పోయినచో మనము వివిధ ప్రణాళికలలో చేయుచున్న ఖర్చు బూడిదలో బోసిన పన్నీరు కాగలదు. ఈ సమస్యకు ఉపాధ్యాయుల శిక్షణావకాశాల సమస్యతో గాఢమైనసంబంధము కలదు. ఉపాధ్యాయులకు ట్రయినింగు సౌకర్యాలను యితోధికముగా అభివృద్ధి చేయుటకు విద్యాశాఖ శ్రద్ధవహించ నుండుట ముదావహమైన విషయము. తరగతులలో ఒత్తిడిని తగ్గించుటనుగూర్చికూడ ప్రత్యేక శ్రద్ధవహించవలసి యుండును.

ఈ సంవత్సరము విద్యాశాఖ ఖర్చులో వేంకటేశ్వరవిశ్వవిద్యాలయ అభివృద్ధికి మూడులక్షలు, ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఆరున్నర లక్షలు కేటాయించ బడినట్లు తెలియుచున్నది. విశ్వవిద్యాలయ ప్రవేశమునుగూర్చిగూడ కొన్ని కట్టుబాటులు చేయుట అవసరమని భావించుచున్నాము. తగిన ప్రతిభాసంపదలేని విద్యార్థులకు ఉన్నత విద్యవలన ప్రయోజనము ఉండజాలదు. అటువంటివారు సెకండరీవిద్యను ముగించినవెంటనే, యేదోయొక వృత్తి విద్య వైపు మరలుట బాగుండగలదు. అయితే, యిటువంటి వృత్తివిద్యావకాశాలను సమృద్ధిగా కల్పించవలసిన ఆవశ్యకత కలదు. మన విద్యా సమస్యలను గూర్చి యీ విధముగా ఆలోచనీయములైన అంశాలు ఎన్నియో కలవు. ఈ సమస్యలను ఆలోచించి తగు సూచనలు చేయుటకు రెండు సంఘాలను ప్రభుత్వము నియమించనున్నట్లు విద్యామంత్రిగారు శాసనసభలో తెలిపియుండిరి. ఈ సంఘాలలో సరియైన వారిని నియమించుట జరుగగలదనియు, మన విద్యాభివృద్ధి ప్రణాళికలు విజయవంతముగా అమలుజరుగగలవనియు ఆశించుచున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమల అభివృద్ధి

కేంద్రమంత్రితో చర్చలకు మంత్రి ఎ.సి. ఢిల్లీ ప్రయాణం

హైద్రాబాద్, ఏప్రిల్ 2

పరిశ్రమల మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ఏప్రిల్ 7న విమానంలో ఢిల్లీవెళ్ళి ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల్ని గురించి 8,9 తేదీలలో కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయిషాతో చర్చలు జరుపుతారు.

ఆయన సహకార పరిశీలక బృంద సభ్యుడుగా ఇటీవల యుగోస్లేవియా, ఇజ్రాయిల్ పర్యటించారు. ఆ జట్టు నివేదిక కొద్దిరోజులలో ప్రభుత్వానికి సమర్పించబడుతుంది. ఆయన ఏప్రిల్ 10కి హైద్రాబాద్ తిరిగి వస్తారు.

శ్రీ ఎస్.బి. గిరి నిరశన దీక్ష విరమణ

బోధన్, ఏప్రిల్ 2

కార్మిక నాయకుడు శ్రీ ఎస్. బి. గిరి తన 9 రోజుల నిరాహార దీక్షను నిన్న విరమించి కలక్టర్ శ్రీ జి. నారాయణశెట్టి యిచ్చిన నిమ్మరసాన్ని త్రాగారు.

నిజాం చక్కెర ఫ్యాక్టరీ బోర్డు ఉప సంఘ సంయుక్త సమావేశంలో తిండి గింజలకు వల్లాకు రు. 5 చెల్లించడంద్వారా మజ్దూర్ సభ డిమాండును మేనేజిమెంట్ అంగీకరించడంవలన దీక్షా విరమణ జరిగింది ఆ తరువాత గిరిని ఊరేగించారు.

పశువుల ఆస్పత్రికి ప్రారంభోత్సవం

వీరంకిలాకులో కృష్ణాజిల్లా పశుప్రదర్శనం సందర్భంగా

వీరంకిలాకు, ఏప్రిల్ 2

కృష్ణాజిల్లా పశుప్రదర్శనం ఇక్కడ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వై. శివరామకృష్ణప్రసాద్ (ఎం ఎల్.ఏ) చే మార్చి 29న ప్రారంభించబడింది. ఈ సందర్భంలోనే అక్కడ చుట్టుపట్లగల గ్రామాల ప్రజలు ఉచ్చికంగాయిచ్చిన విరాళాలద్వారా 50 వేల రూపాయలతో నిర్మించిన పశువుల ఆస్పత్రి భవనాలకు శ్రీ బి.సి. గంగోపాధ్యాయ (జిల్లా కలెక్టరు) ప్రారంభోత్సవము చేశారు. ఈభవనానికి శ్రీ కొత్తరఘురామయ్య 1958 అక్టోబరు 20న శంకుస్థాపన చేశారు.

ఈఆస్పత్రిలో 50 పశువులకు ఒక్కసారిగా చికిత్సపొందేసౌకర్యాలున్నవి. ఈ ఆస్పత్రి 20-30 గ్రామాలకు ఉపకరిస్తుంది.

జిల్లా పశుగణాభివృద్ధి అధికారి డా॥ మల్లాది రామేశ్వరరావు తన అధ్యక్షోపన్యాసంలో వీరంకిలాకులో పాలు నిలవఉండేందుకు చల్లార్చేశీతల యంత్రాన్ని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. విజయవాడలో ఏర్పాటు చేసే పాలపొడి ఫ్యాక్టరీకి యిదితోడ్పడగలదు.

మాసపులకువలెనే పశువులకు కూడ చికిత్సాకేంద్రాలు ఎంతో అవసరమని శ్రీ యార్లగడ్డ శివరామకృష్ణప్రసాద్ అన్నారు.

పశుగణం మన సేద్యానికి, పాడికి ఎలా ఉపయోగిస్తున్నదో దానిదృష్ట్యా పశుపోషణ ఎంతఅవసరమో వివరిస్తూ శ్రీ గంగోపాధ్యాయ మాట్లాడారు. పశువుల ఆస్పత్రి కమిటీ అధ్యక్షుడు డా॥ గద్దె సుదర్శనరావు స్వాగతము చెప్పారు. కార్యదర్శి శ్రీ కోనేరు రామయ్య నివేదిక చదివారు. శ్రీ పాతూరి నారాయణరావు కలెక్టరుకూ, జిల్లాపరిషత్తుఅధ్యక్షునికీ స్వాగతపత్రం సమర్పించారు. డా॥ వి మల్లికార్జునరావు అభినందనలు తెలిపారు. రాత్రికికూచిపూడివారు హరిశ్చంద్ర నాటకం ప్రదర్శించారు. (స్వ.వి)

శిఖరాగ్ర చర్చల్లో ఆసియా ప్రాతినిధ్యం

అవసరమని ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో స్పష్టీకరణ

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 2

రెండు మాసాలపాటు 12 దేశాలలో పర్యటనార్థం బయలుదేరిన ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో నిన్న పాలం విమానాశ్రయంలో శిగంటలసేపు ఆగిన సందర్భంగా శ్రీ నెహ్రూతో సంభాషించారు. ప్రధాన మంత్రిఇంటవిందారగించిన తర్వాత ఈ సంభాషణలు ప్రారంభమయినవి. బాగ్దాద్‌కు బయలుదేరేముందు విమానాశ్రయంలో కొందరు పత్రికా ప్రతినిధులు "మీ రేమిమాట్లాడా"రనిప్రశ్నించగా సమాధానమిస్తూ డా॥ సుకర్నో "ప్రపంచ పరిస్థితిని గురించిన అన్ని సమస్యలు, భారత- ఇండోనీషియాల మధ్య సహకారాభివృద్ధిని గురించి మాట్లాడా"మన్నారు.

సంభాషణలు సంతృప్తికరంగా సాగాయా అన్న ప్రశ్నకు-నెహ్రూతో సంభాషణలెప్పుడూ సంతృప్తికరంగానే వుంటాయని డా॥ సుకర్నో అన్నారు. ద్వితీయ బాండుంగ్ సమావేశాలున్నవా అన్న మరో ప్రశ్నకు ఆయన వేచిచూడు మన్నారు. నిరాయుధీకరణ మరియు శాంతికి సంబంధించిన యే శిఖరాగ్ర చర్చలలోనయినా ఆసియాకు తప్పక ప్రాతినిధ్యముండాలని శ్రీ నెహ్రూతో పాటు తాను భావిస్తున్నట్లుకూడ మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన తెలిపారు. వీరి సంభాషణలు ఒక గంటసేపు కొనసాగాయి.

డా॥ సుకర్నో ఒక ప్రత్యేక విమానంలో గతరాత్రి 9-15 గంటలకు ఇచటికి వచ్చినప్పుడు ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, డా॥ రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నెహ్రూ ఆర్థికమంత్రి శ్రీ దేశాయి స్వాగత మిచ్చారు.

ఇండోనీషియా పర్యటనకై నెహ్రూకు ఆహ్వానం

డా॥ సుకర్నో అదేరాత్రి 12-30 గంటలకు బాగ్దాద్‌కు బయలుదేరేముందు పాలం విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూను ఇండోనీషియాకు రావలసినదిగా ఆహ్వానించానని ప్రకటించారు. మీ ఆహ్వానానికి సమాధానమేమి వచ్చినదన్న ప్రశ్నకాయన మీరేజవాబీయవలసినదన్నట్టుగా శ్రీ నెహ్రూను గూడగా తానెప్పుడూ ఇండోనీషియాకు వెళ్ళుటకు ఉత్సాహపడుతుంటాననీ- కాని ఎప్పుడు వెళ్ళేది తాను చెప్పలేనని శ్రీ నెహ్రూ తెలిపారు. శ్రీమతి ఇందిరాగాంధీని కూడ తమ దేశం రావలసినదిగా కోరానని డా॥ సుకర్నో అన్నారు.

పశువుల ఆస్పత్రికి ప్రారంభోత్సవం

వీరంకిలాకులో కృష్ణాజిల్లా పశుప్రదర్శనం సందర్భంగా

వీరంకిలాకు, ఏప్రిల్ 2

కృష్ణాజిల్లా పశుప్రదర్శనం ఇక్కడ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వై. శివరామకృష్ణప్రసాద్ (ఎం ఎల్.ఏ) చే మార్చి 29న ప్రారంభించబడింది. ఈ సందర్భంలోనే అక్కడ చుట్టుపట్లగల గ్రామాల ప్రజలు ఉచ్చికంగాయిచ్చిన విరాళాలద్వారా 50 వేల రూపాయలతో నిర్మించిన పశువుల ఆస్పత్రి భవనాలకు శ్రీ బి.సి. గంగోపాధ్యాయ (జిల్లా కలెక్టరు) ప్రారంభోత్సవము చేశారు. ఈభవనానికి శ్రీ కొత్తరఘురామయ్య 1958 అక్టోబరు 20న శంకుస్థాపన చేశారు.

ఈఆస్పత్రిలో 50 పశువులకు ఒక్కసారిగా చికిత్సపొందేసౌకర్యాలున్నవి. ఈ ఆస్పత్రి 20-30 గ్రామాలకు ఉపకరిస్తుంది.

జిల్లా పశుగణాభివృద్ధి అధికారి డా॥ మల్లాది రామేశ్వరరావు తన అధ్యక్షోపన్యాసంలో వీరంకిలాకులో పాలు నిలవఉండేందుకు చల్లార్చేశీతల యంత్రాన్ని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. విజయవాడలో ఏర్పాటు చేసే పాలపొడి ఫ్యాక్టరీకి యిదితోడ్పడగలదు.

మాసపులకువలెనే పశువులకు కూడ చికిత్సాకేంద్రాలు ఎంతో అవసరమని శ్రీ యార్లగడ్డ శివరామకృష్ణప్రసాద్ అన్నారు.

పశుగణం మన సేద్యానికి, పాడికి ఎలా ఉపయోగిస్తున్నదో దానిదృష్ట్యా పశుపోషణ ఎంతఅవసరమో వివరిస్తూ శ్రీ గంగోపాధ్యాయ మాట్లాడారు. పశువుల ఆస్పత్రి కమిటీ అధ్యక్షుడు డా॥ గద్దె సుదర్శనరావు స్వాగతము చెప్పారు. కార్యదర్శి శ్రీ కోనేరు రామయ్య నివేదిక చదివారు. శ్రీ పాతూరి నారాయణరావు కలెక్టరుకూ, జిల్లాపరిషత్తుఅధ్యక్షునికీ స్వాగతపత్రం సమర్పించారు. డా॥ వి మల్లికార్జునరావు అభినందనలు తెలిపారు. రాత్రికికూచిపూడివారు హరిశ్చంద్ర నాటకం ప్రదర్శించారు. (స్వ.వి)

చారిత్రక ప్రాముఖ్యంగల కట్టడాల సంరక్షణ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

దేశంలో వివిధ ప్రాంతాలలోగల 107 ప్రాచీన చారిత్రక ప్రాముఖ్యంగల కట్టడాల సంరక్షణ బాధ్యతను ప్రభుత్వం వదులుకుందనీ నేడు వెలువడిన గెజెటులో ప్రకటించ బడింది.

ఈ కట్టడాల సంరక్షణ బాధ్యత యికపైన రాష్ట్రప్రభుత్వాలదే. కేంద్ర పురావస్తుశాఖ స్థాయీ సంఘం సిఫార్సుపై కేంద్రం యీ నిర్ణయం తీసుకుంది. జాతీయ ప్రాముఖ్యంగల కట్టడాల జాబితాలో నుంచి వీటిపేర్లను తీసివేయవలసిందని ఆ సంఘం సూచించింది. జాతీయ ప్రాముఖ్యంగల కట్టడాల సంరక్షణ బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే.

భారతదేశంలోని ప్రాచీన, చారిత్రక ప్రాముఖ్యంగల కట్టడాలను స్థూలంగా మూడువర్గాలుగా విభజించవచ్చును.

మొదటివర్గం:- జాతీయ ప్రాముఖ్యంగల పని స్పష్టంగా చెప్పదగినవి, కేంద్రప్రభుత్వపు సంరక్షణకు అర్హమయినవి. రెండవవర్గం:- ముఖ్యమయిన కట్టడాలయినా, మొదటి వర్గములో చేరినవి. నాటి రాష్ట్ర ప్రభుత్వాలే సంరక్షించాలి. మూడవవర్గం:- స్థానిక ప్రాముఖ్యంగల కట్టడాలు, వీటిని స్థానిక సంస్థలే సంరక్షించాలి.

జాతీయ ప్రాముఖ్యంగల కట్టడాల సంరక్షణ ప్రమాణాలను మరింత పెంపొందించాలని కొంతకాలంగా భారత ప్రభుత్వం శ్రద్ధవహిస్తోంది. ప్రస్తుతం యీవర్గం క్రిందికి వచ్చే కట్టడాలు దాదాపు అయిదువేలు వున్నాయి అప్పుడప్పుడు మరికొన్ని కట్టడాలపేర్లు కూడా యీ జాబితాలోకి ఎక్కుతూ వుంటాయి.

సుప్రసిద్ధమయినవీ, జాతీయప్రాముఖ్యంగలవీ అయిన కట్టడాలనే జాతీయ కట్టడాల జాబితాలో చేర్చితే, కేంద్ర పురావస్తు శాఖ వనరులు సద్వినియోగపడగలవని భావించ బడింది. పైగా ప్రాచీన స్మారక చిహ్నాల దేశవ్యాప్తముగా వున్నాయి. చాలా సందర్భాలలో, ప్రజల సహకారంతో, రాష్ట్రాల అధికారులూ, లేదా స్థానికాధికారులూ మాత్రమే వాటిని తగువిధంగా సంరక్షించ వీలవుతుంది.

జాతీయ జాబితానుంచి బదిలీ చేయబడిన చారిత్రక కట్టడాలను తగు విధంగా సంరక్షించ గలిగేందుకు గాను రాష్ట్రప్రభుత్వాలకు గ్రాంటు లివ్వాలన్న ప్రతిపాదనను కూడా కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది.

కేంద్ర ప్రభుత్వం సంరక్షణ బాధ్యతను వదులుకున్న కట్టడాలను ఇకపైన కేంద్రం నుంచి సహాయం పొందుతూ రాష్ట్ర ప్రభుత్వాలే తమ నిధులనుంచి సొమ్ము వెచ్చిస్తూ సంరక్షించాలి.

దక్షిణాఫ్రికా ప్రభుత్వ విధానం మారక తప్పదు

ప్రెసిడెంట్ నాసర్ ఆశాభావం

అలిగఢ్, ఏప్రిల్ 2

దక్షిణాఫ్రికా ప్రభుత్వ దమన చర్యలనుగూర్చి ప్రపంచ ప్రజాభిప్రాయం వల్లతుదకు దక్షిణాఫ్రికా ప్రభుత్వవిధానాలమీద ప్రభావం పడగలదని ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ అభిప్రాయం వెల్లడించాడు. దక్షిణాఫ్రికా వ్యవహారాలపై ప్రపంచదేశాలు వెల్లడిస్తున్న ఆందోళన ద్వారాసంభవించే నైతిక శక్తిని ఇక ఏమాత్రం నిర్లక్ష్యంచేసే అవకాశం ఉండదని నాసర్ విలేఖరులకు చెప్పాడు.

దక్షిణాఫ్రికా సమస్యచర్చించేందుకు మరో బాండుంగ్ సమావేశం జరుపుతారాఅన్న ప్రశ్నకాయన ఆవిషయం ఎలాఉన్నప్పటికీ తాను నెహ్రూతో ఈ సమస్య చర్చించాననీ ఏప్రిల్ నెలలో కెయిరోలో తాను ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నోతో చర్చిస్తాననీ పైగా ఆఫ్రో ఆసియా దేశాల అభిప్రాయాలు విస్పష్టమైనవే అనీఅన్నాడు.

రంగమహల్ రోడ్‌లో మార్కెట్ నిర్మాణం

హైద్రాబాద్, ఏప్రిల్ 2

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వర్క్స్ స్పెషల్ కమిటీ మార్చి 25న శ్రీ బి. రాందేవ్ అధ్యక్షతన సమావేశమై గౌలిగూడా నియోజకవర్గంలోని రంగమహల్ రోడ్‌లో మార్కెట్ నిర్మాణానికి రు. 1,15,000 మంజూరు చేసింది.

* బాతాఖానీ *

ప్రతి ఆర్థికసంవత్సరాంతానికి ఆలిండియా రేడియో వారు కొన్ని ఉత్సవాలు జరుపుతుంటారు; ఈ సంప్రదాయం క్రింద నిర్వహింపబడేవి ఫిబ్రవరిలో "వినోద వారం", మార్చిలో "నాటక సప్తాహం". ప్రతి యేడాదీ "ఆకాశవాణి సాహిత్య సమారోహ్" (A-S-S) కూడా జరుగుతుంటుంది. ఈ ఉత్సవాలు ఆకాశవాణిలో ఇటీవల జరిగింది నాటక సప్తాహం.

ఈ నాటక సప్తాహం సందర్భంగా హైద్రాబాద్ రేడియో కేంద్రంలో ఏర్పాటైన రంగస్థలం నుండి మూడు నాటకాలు ప్రసారమయ్యాయి, ప్రదర్శింపబడ్డాయి. గుంటూరు నుండి వచ్చిన ఒక సమాజం వారు "బాల నాగమ్మ" నాటకాన్ని శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు నిర్వహణ క్రింద ప్రదర్శించారు. శ్రీ మందపాటి మంచి ఉత్సాహం, సామర్థ్యం కలయవనటుడు. ఈ నాటకాన్ని రచించింది కూడా ఆయనే; నటనకు అనుగుణంగాఉండే ప్రధానపాత్ర మాయల మరాఠీని ఆయనే ధరించారు. వాక్యాన్ని మందంగా నడిపిస్తూ నొక్కి పలకడం ద్వారా బరువును సృష్టించి పాత్రను పోషించడానికి రచనలోపలు చోట్ల వృత్త్యనుప్రాసాలంకారాన్ని వాడి శబ్దాలంకారంద్వారా శ్రోతల్ని ఆకర్షించాలన్న ప్రయత్నం చేశారు. దానికితోడు ఉచ్చారణలో ప్రతిపదంలోని ప్రథమాక్షరానికీ ఉన్నాలేకున్నా "ఒత్తు" ఇచ్చి పలకడం ద్వారా "మ్లాయల మ్లరాఠీ" పాత్రను జనరంజకం చేయదలిచారు. మిగిలిన పాత్రలన్నీ చెప్పుకోదగ్గట్లు లేవు. ఒక్క చాకలి తిప్పడి పాత్రను సమర్థతతో ప్రదర్శించి అనుగుణమైన నటనచూపిన శ్రీ అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి మాత్రం ప్రశంసనీయంగా ఉన్నారు. స్త్రీపాత్రలు నాటకానికి వన్నె తేలేదు. వేషం బాగున్నా బాలనాగమ్మ భర్త పద్మాల రాజుగా మారి అంతగా రాణించలేదు. కాని రేడియో అన్నప్పుడు తదనుగుణమైన సాంకేతిక వ్యవహారాల్ని మాత్రం యీ సమాజం వారు పరిపోషించారు.

రెండో నాటకం "ఆత్మ వంచన". ప్రదర్శించిన నవ్యసాహితీ సమితి నాటకశాఖకుగాని రచయితకుగాని నటీనటులకుగాని ఆ పేరు వక్రభాష్యంగా అనుసంధింపకుండా ఉత్తమంగా ప్రదర్శింపబడి ప్రసారమైన నాటకం ఇదే. శ్రీ బుచ్చిబాబు (శివరాజు వెంకట సుబ్బారావు) రచించిన యీనాటకం చాల చక్కని గమనంతో హృదయాన్ని ద్రవింపజేసే పతాక సన్నివేశంతో చకచకా నడిచింది. రచనకు సంపూర్ణమైన న్యాయం చేకూర్చారు. నటీనటులు, స్వయముగా శ్రీ బుచ్చిబాబు రేడియో అధికారి కావడము వల్ల ఆయనవ్రాసిన నాటకం రేడియోకు అనుసరించడానికి చాల అనువైన రూపములో ఉంది. దాన్నే రంగస్థలంమీద ప్రదర్శిస్తూ ప్రసారం చేయడానికి నవ్యసాహితీ సమితి జరిపిన కృషి విజయవంతమైంది. మొత్తము నాటకం సప్తాహంలో అటు విజయవాడలోను ఇటు హైద్రాబాదులోను ప్రదర్శనం ప్రసారం జరిగిన తెలుగు నాటకాలన్నింటా ప్రేక్షకాభిమానాన్ని చూరగొని ఉత్తమంగా రేడియో ప్రేక్షకులు-శ్రోతల్ని దృష్టిలో ఉంచుకొని ఒక్క క్షణమైనా వృథాచేయకుండా చక్కని నటనతో ఒప్పిస్తూ నడిచిన నాటకం "ఆత్మవంచన" ఒక్కటే అనవచ్చు. గోపాలం పాత్రధారి శ్రీ డి. రాజేశ్వరరావు. రాణి పాత్రధారిణి శ్రీమతి వి. ఎస్. రమాదేవి, వాణి పాత్రధారిణి శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి, రాజశేఖరం పాత్రధారి శ్రీ నండూరి మురళీకృష్ణ యీ నాటకములో చెప్పుకోదగిన పాత్రధారులు. వీరివల్లనే నాటకం విజయవంతమైంది. అక్కడక్కడ "అతి" ఛాయ లున్నప్పటికీ పాత్రను ప్రేక్షకుల అభిమాన ప్రాంతం చేయడములో కృత కృత్యుడై నారాగోపాలం పాత్రధారి. రాజశేఖరం పాత్రధారి నాటకపు చివరి సగములోను ఉత్తమ నటన ప్రదర్శించారు. రాణిగా నటించినామె స్వయముగా రేడియో ఉద్యోగిని కావడంవల్ల ఏ వాక్యము ఎలా అనాలో మాడ్యులేషన్ అద్భుతముగా నిర్వహించ గలిగారు. వాణి పాత్రధారిణి చాల చలాకీగా గోపాలం పాత్రకు తగ్గట్లు నటించి మెప్పుపొందింది. ఈపాత్రల వెనుక మిగిలిన పాత్రలకు గ్రహణం పట్టింది. నాటక సప్తాహములో ఉత్తమంగా ఉన్న నాటకం "ఆత్మవంచన."

ఇకపోతే మూడోనాటకం "చిత్రి నళీయం" ఆంధ్రనాటకపితామహుడు కీ. శే. ధర్మవరం కృష్ణమాచార్యులు రచించిన యీనాటకాన్ని రేడియోకు దిద్దిన విజయవాడ రేడియోకేంద్ర నాటక ప్రయోక్త శ్రీ బందా కనకలింగేశ్వరరావు బృందం ప్రదర్శించారు. నాటకం ప్రశస్తమైంది, నలుని పాత్ర శ్రీ బందా స్వయముగా ధరించారు. దమయంతిగా శ్రీమతి కమలా చంద్రబాబు (మద్రాసు రేడియో) వేశారు. ఈనాటకం, నటీనటుల ఖ్యాతినిబట్టి ప్రేక్షకుల్ని రావించేందుకు జరిగిన ప్రచారాన్నిబట్టి యీ ప్రదర్శనాన్ని తిలకించేందుకు రేడియో స్టేషనులో ఎన్నడూ సమావేశము కానంత మంది సమావేశమయ్యారు. రేడియో అధికారుల ఏర్పాట్లకు కొన్నిరెట్లమంది రావడముతో కొంత రేడియో అధికార్లు, కొంతప్రేక్షకులు యిబ్బంది పడకపోలేదు! కాని వచ్చిన ప్రేక్షకులంతా సంస్కారంగల రంగస్థలాభినానులు విజ్ఞులుకనుక మా నాటకప్రదర్శనం నిరాఘాటంగా సాగిపోయింది. మంత్రులు, న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు పలుకుబడిగల ప్రముఖులు, రచయితలు, జంట నగరాల నాటక సమాజాల వారు- ఇంతమంది యెంతోఆశతో వచ్చి నాటకంచూసి (నాటకంలో తెరల నృత్యం చూసి) చప్పరిస్తూ వెళ్ళారు. ముఖ్యంగా యీ నాటకం రంగస్థల దృష్టితోను, ముందు కుర్చీలలో కూర్చున్న "పెద్

1929వ సంవత్సరంలో నాకు తొలిసారిగా టెరరిస్టుపార్టీతో పరిచయం కలిగింది. మాస్టర్‌దా పేరు కూడ అంతవరకు వినియుండలేదు. చిటగాంగు పాయుధ దాడికి ముందు నా సహచరులలో ఒకరు "ఈసారి చిటగాంగుకు నీవు వచ్చినప్పుడు మన నాయకుడు సూర్జయాసేన్ వద్దకు తీసుకపోతాను" అన్నాడు.

కాని అపుడు నాకు ఆ అవకాశం తప్పిపోయింది. నేను చిటగాంగ్‌కు తిరిగివెళ్ళే లోపలనే 1930 వ సంవత్సరం ఏప్రిలు మాసంలో పాయుధ దాడి జరిగిపోయింది. పత్రికలన్నీ సూర్జయాసేన్ నాయకత్వంలో జరిగిన ఆ వీరోచిత దాడికి అనేక విధాల ప్రశంసిస్తూ సమాచారం ప్రకటించినవి.

సుమారు మూడు నాలాల తర్వాత వేసంగి సెలవులకు కలకత్తానుంచి చిటగాంగ్‌కు వెళ్ళాను. ప్రభుత్వ అధికార వర్గాలలో యెక్కడచూచినా పూర్తిగా భయమూ, దిగులుపాటూ చిహ్నాలు కనబడ్డవి. కతివంగాకర్యూఫ్యా ఆర్డరులు అమలుపరచబడి వుండినవి. పోలీసు దళాలూ రహస్య పరిశోధక శాఖవారూ ఎక్కడచూచినా నిండిపోయివున్నవి. పొద్దుకూకిందంటే బ్రిటిషువాళ్ళు ఆడవాళ్ళు కాని మగవాళ్లుకానిఅరఖుడియకూడ ఆటోలో వుండడానికి భయపడిపోతున్నారు. వారు రాత్రులంతా స్టీమర్లలో గడిపేవారు. ప్రభుత్వాధికార వర్గాలలోని భయభ్రాంతులు ఆకాశాన్నంటాయి. అందుకేమీ సందేహంలేదు. ఆశ్చర్యపడవలసిందికూడ కాదు.

మాస్టర్‌దాను గురించి నానారకాల కథలు అప్పుడే మూలమూలలా రకరకాలుగా వ్యాపించినవి. పోలీసుల బందోబస్తు యెంతగావుండినా ఒక ముసలి తోటమాలికేషంలో తప్పిరీచుకపోయాడనీ, ఒక సన్యాసి వేషంలో పల్లెటూళ్ళ జనంతో మాట్లాడుతుంటే తాము కళ్లారాచూచామనీ, గ్రామాలలో గుండ పట్టపగలే ఒక పోలీసు అధికారితోకూడ త్రోవలో నిర్భయంగా మాట్లాడుతూ వెళ్ళాడనీ, యీవిధంగా అనేకులు అనేక రకాలుగా మాస్టర్‌దా మాయమైన వుదంతాన్ని గురించి చిలువలు పలువలుగా యెక్కడ చూచినా యెవరినోట విన్నా చెప్పుకోడం ఆరంభమైంది.

ఆమాయకులైన గ్రామీణులు మాస్టర్‌దాకు కనుకట్టు విద్యలు వచ్చునని కొందరు అదృశ్యమయ్యే యక్షిణీ మంత్రాలు తంత్రాలూ వచ్చుననీ, గాలిలోకూడ కనబడకుండా యెగిరిపోగలడనీ, ఆ బ్రహ్మదేవుడికూడ అతన్నిపట్ట శక్యంకాదనీ, అతనికి యేదో దైవికశక్తి వుండబట్టే సర్కారును అలా గడగడ లాడిస్తున్నాడనీ అనేకంగా చెప్పుకోసాగినారు.

చదువూ సంస్కారం గలవాళ్ళు కూడా మాస్టర్‌దాను గురించి ఆశ్చర్యంగా చెప్పుకొనేవాళ్లు. "ఏమి దేవుడా? ఏం కీర్తిమంతుడండీ భగవాన్ ఆ ప్లాసీ యుద్ధంలో కూడా ఇలాంటి విచిత్రసంఘటనలు చూడలేదు; వినలేదుకదా? అని ఆశ్చర్యపోయేవారు. సూర్జయాసేన్ చేసిన ప్రతి సాధారణ సంఘటననుకూడా ప్రతివాడూ తానెరిగిన ప్రతివానికీ రహస్యంగా ఒకరికొకరు చెవుల్లో "ఇలా చేశాడట సూర్జయాసేనుడు?"అని చెప్పుకొనేవారు. మరికొందరు తాము అతన్ని యెక్కడ చూచిందీ, యెలా చూచిందీ, ఆయన నోట వచ్చిన ప్రతి మాటనూ, ఆయనచేసిన ప్రతి మూలు పనినీకూడ గొప్పగా వర్ణించి చెప్పేవారు. మరికొందరు తమ కల్పనా శాల్యంతో కథలు అల్లి వినేవారి గుండెల్లో ఆయన చర్యలు గట్టిగా నిలిచేలా వర్ణించేవారు.

సూర్జయాసేన్, అతని అనుచరవర్గం యొక్క ఆచూకీ చూపుమని పోలీసులు ప్రజలనేసులను చిత్రహింసలు పెట్టేవారు. కాని ప్రజల నోట ఒక్క మాటకూడ సాధించలేకపోయినారు. సూర్జయాసేనునీ అతని అనుచరులనూ పట్టిచ్చినవారికి వేల రూపాయల బహుమానాలు యిస్తామని ప్రకటించారు పోలీసువాళ్ళు. ఆ ప్రకటనలు విని, ప్రజలు యీ గుప్తి రూపాయలకు చిక్కుతాడా అతనూ? అని యెగతాళి పట్టినారు. సూర్జయుని వివిధ వీరకృత్యాలు కారణంగా పాపం అమాయకులైన ప్రజలు కొందరు అమానుషంగా పోలీసువారిచేత చిత్రహింసల పాలైనారు. నిజంగావాళ్లుఏమీఎరగని అమాయకులు. అయినా సూర్జయుని గురించి వీరు కాలంతో వర్తమానంకూడ చెప్పేవారు కాదు. పోలీసుల హింసలను ధీరిరాయుకాని బాధ పడలేదు, భయపడలేదు, చింతించలేదు, లొంగిపోలేదు. అంతేకాదు, అతన్ని గురించి యమయాతనలు పడేటప్పుడు కూడ మనసులోకూడ పొక్కపాల్లుమాట కూడ అనుకోలేదు.

చిటగాంగ్ అజ్ఞాతవీరుడు:

సూర్జయ సేనుడు

మూలం: శ్రీమతి కల్పనాదత్

అనువాదం: శ్రీ గొట్టిముక్కుల కృష్ణమూర్తి

ప్రజలు పోలీసులను చూచేసరికి యెగతాళి పట్టించేవారు. పోలీసులు వారిని పట్టుకోడానికి చేసిన ప్రయత్నాలు చిత్తుగా ఓడిపోయిన సందర్భాలలో పోలీసులను కోతుల్లా ఆడించి యెగతాళిపట్టించేవాళ్లు. పాట్యా అనే గ్రామానికి యితర ప్రాంతాలనుంచి మిలిటరీ బళాలను రప్పించివుంచారు. సూర్జయుడు ఆ గ్రామంలోనేవున్నాడని వారు విన్నారు. ఒకరోజు రాత్రి దాదాపు ఇన్నూరు, మున్నూరుమంది సైనిక పటాలం సూర్జయుని యింటిని చుట్టుముట్టింది. మర్నాడుదయం యింటి యజమానిని పిలిచి"ఎవరు నీవు" అని అడగ్గా,"సూర్జయాసేనుడిని" అని అన్నాడతను. ఆ మాటలకు ఆ మిలిటరీవారి దిగ్భ్రమకు అంతులేదు. "సూర్జయాసేన్?, ఏ సూర్జయాసేనువు?" అని అడుగ్గారాతో అడిగారు. ఏమాత్రం చలించకుండా "మాస్టర్ సూర్జయాసేన్‌ను" అన్నాడు. సైనికులు పట్టరాని సంతోషంతో అతన్ని అరెస్టు చేసుకున్నారు. చిటగాంగ్‌లోని రహస్య పరిశోధక శాఖవారినుండి సూర్జయుని ఫొటోలు తెప్పించి పోలికలు చూచుకున్నారు. ఇంకేముంది, తాము పట్టుకున్నది అసలు మాస్టరు సూర్జయుని కాదు. ఆ గ్రామంలోని స్కూలుమాస్టర్ సూర్జయుడిని. పిచ్చి పుల్లయ్యలై పోయినారు సైనికులంతా. ఈవార్త బయటికి పొక్కేసరికి బజార్లో ఆడుకునే పిల్లలు మొదలు మిలిటరీవాడిని చూచేసరికి లేదిడీ పట్టించసాగినారు. కొందరు ముసలి తాతయ్యలు "ఆతడిని పట్టుకోడానికి కాస్తమెదడుఅరువైనా తెచ్చుకోండి బాబూ!" అనసాగినారు.

1931 వ సంవత్సరం జూన్ మాసములో నన్ను కలియవలసినదిగా మాస్టర్‌దా కబురంపినాడు. అది గాఢాంధకారపు రాత్రి. చిటచిట వర్షం కురుస్తోంది. ఒక మారుమూల సందులో ఒక యింటి బయటివైపు గదిలో దోమతెరలో దాగివున్నాను కనిపెట్టుకొని. ఒకరువచ్చి "హల్లో" అని పలకరించారు. తర్వాత ఇంకొకరు వచ్చారు. మినుకుమినుకుమనే ఆ దీపంబుడ్డి వెలుగులో నాకుఇంకేమీ అవుపడలేదు. ఆ వచ్చిన కొత్తవారు ఇద్దరూ తమలో తాము శ్వాసలిగబట్టి మెల్లగా ఏదోమాట్లాడుకొంటున్నారు. అందరునుంచి వారిద్దరిలో మాస్టర్‌దా యెవరైందీ గుర్తించ లేకపోయినాను. తర్వాత నిదానంగా తెలుసుకున్నాను. పొట్టిగా సన్నగా అతిమితభాషిగా తోచినాడు. ఆ వాలకంచూస్తే అతనికి వచ్చిన చికుదు "చిటగాంగ్ విప్లవ వీర నాయకుడు"ను యెవరూ నమ్మలేరు. అతని ఆకారంలో యేప్రత్యేకతాలేదు. అంతకుముందే మునిగించి యుండిన నా ఇంటర్మీడియట్ సైన్సు పరీక్షలగురించి యెలా వ్రాశావు అని విచారించాడు. "అంత బాగావ్రాయలేదు" అన్నాను."అంతగా ఎక్కువగా రాజకీయాల్లో యెందుకు పడ్డావు?" అన్నాడు. విద్యార్థులు విద్యావిషయంలో అశ్రద్ధచూపడం సరిపడేది కాదాతనికి.

అపుడు రాత్రి సుమారు రెండు గంటలవేళ దాటింది. తెల్లవారేలోగా మాస్టర్‌దా వెళ్లిపోవాలి. అందుచేత మళ్ళీ కలుద్దాం అని చెప్పి వెళ్ళిపోయినాడు.

మాస్టర్‌దా తోటి ఈ తొలి సమావేశం జరిగినందుకు నా సంతోషానికి పట్టపగ్గాలులేవు. ఒక విధమైన సంతోషం-భక్తీ, ఆశ్చర్యమూ, బిడియమూ భయమూ కలిగాయి నాకు మనసులో. వారు యేమి చేయుమని చెప్పినాసరే నిముషం ఆలస్యం లేకుండా చేసితీరాలని అర్థిపోయినాను. ఆ తర్వాత యెవరు కనబడినా మాస్టర్‌దాను కలిసి మాట్లాడానని చెప్పాలని ఉవ్విళ్ళూరినాను. అంతవరకూ మాస్టర్‌దాను చూడని నాతోడికామేడ్ "ప్రీతివదాదార్"తో మన మాస్టర్‌దా, డాక్టర్ దాకంటె గొప్పవాడనిపిస్తుంది అని చెప్పేశాన్ని. శరత్‌చంద్రుని పథేర్ దాబీ" కార్యక్రమంలో డాక్టర్ దాది ప్రముఖ విప్లవవీరపాత్ర; నేనూ అలానే అనుకుంటానన్నది ప్రీతి.

ఈ తొలి సమావేశం తర్వాత అనేక పర్యాయాలు మాస్టర్‌దాను కలుసుకొన్నాను. అతన్ని గురించి చెప్పబడే కథలన్నీ నిజమైనవిగానే తోచిందినాకు. ఒకసారి వారితో తనను గురించి ప్రజలు యెక్కువగా చెప్పుకొనే గాథలు గురించి చెప్పాను. "ఆ కథలన్నీ నిజంకావు. కాని దీని తగా ప్రయత్నించినా ఫలించలేదనీ తుదకు యింకేమీ తోచక రాత్రి తన తల్లి పెట్టె పగులగొట్టి తెచ్చానని ఒక జత చేతులకు పెట్టుకొనే వెండి మురుగులు రెండు రూపాయల వెలచేసేవి మాస్టర్‌దా ముందుంచాడు. మాస్టర్‌దా కళ్లు చెమ్మగిల్లినవి. అతని పేరు లిస్టులో మొదటివానిగా నిర్ణయించాడు.

మాస్టర్‌దా తన సహచరులంటే ప్రాణాలిచ్చేవాడు. వారి మంచిచెడ్డల గురించి యెంతో జాగ్రతగా కనిపెట్టి చూస్తుండేవాడు. వారి కుటుంబ కష్టాల్లోకూడ అవసరం వచ్చిందంటే సహాయపడి ఆదుకొనేవాడు. అజ్ఞాత జీవితమంటే అనిశ్చితమూ అతిదుర్భరమూ అయినట్టిది. కాని యెవరికీ పుష్టికరమైన ఆహార విషయంలో లోటురానిచ్చేవాడుకాదు. ఖర్చుల్లో పొదుపరితనై డబ్బు మిగల్చగలను కాని నాకు కావలసినది నా అనుచరులు డబ్బుకాదు. అనేవాడు. అజ్ఞాత జీవితంలో అనుచరులకు విసుగూ దిగులూ పుట్టకుండా, ఐక్యతా వుత్సాహాలతో వుల్లాసంతో వుండటానికని అపుడపుడు ఆ కొండల గుహల్లోకూడ పాటలు వినోదాలు జరిపించేవాడు. తానుకూడ వాటిలో పాల్గొనేవాడు. మొదట్లో చూచినప్పుడు అతనుమౌనముగా నియమబద్ధంగా కనబడేవాడు కాని పరిచయం బాగా అయిందంటే అతని హాస్యమూ వినోద ప్రసంగాలూ ఆశ్చర్యం కలిగించేవి. ఈవిప్లవోద్యమకారులను యెప్పుడూ వుల్లాసంగా వుంచడమనేది చాలా కష్టమైన పని అనేవారు.

ఆయన హృదయం చాలా ఆర్ద్రమైనది. ఉద్యమాలలో గతించిన తోడివారి ప్రసక్తులు వచ్చినపుడల్లా యెంతో బాధ వ్యక్తపరచేవారు కాని కార్యరంగంలో దూకినపుడూ భ్రమాదకర పరిస్థితులు యెదుర్కొనవలసివచ్చినపుడూ ఆ హృదయము వజ్రంలా కఠినమయ్యేది.

1932 వ సంవత్సరం జూన్ నెలలో ధాళ్‌ఘాట్ అనే పల్లెలో వుంటు వచ్చినాడు. అతనివద్ద నిర్మల్ సేనుడు న్నాడు. ప్రీతి వదాదార్ అతన్ని చూడడానికి వెళ్ళింది. పోలీసులు వీరి వునికి యెలాగో పసిగట్టివున్న ఇంటిని చుట్టుముట్టినారు. ఇరుపక్షాల తుపాకి కాల్పులు జోరుగా సాగినవి. కొంతసేపటికి క్యాప్టెన్ క్యామరాన్ మరియు నిర్మల్ దాలు గాయపడినారు. పోలీసులకు ప్రీతి యెవరో తెలియదు. ఆమె పరారీలో వున్నదికాదు. కేవలం మాస్టర్‌దాను చూడడానికే వచ్చినవ్యక్తి. కాని గాయపడిన స్నేహితుడు నిర్మల్ దాను వదలి వెళ్ళలేకపోయింది. తన చిరకాలపు అనుచరుని వదలివెళ్ళడం మాస్టర్‌దాకు నులభంకాదు. కాని వృథాగా చిక్కులబడి బలికావడంలో ఆయనకు నమ్మకంలేదు. ఇంకా ఎన్నోకొండంత బాధ్యతలూ, కార్యక్రమాలూ అతని నెత్తినవున్నవి. ప్రీతిని తీసుకొని నిర్మల్‌ను వదలి తప్పించుకొని పోయినాడు.

అతికిష్టమూ ప్రమాదకరమూఅయిన సందర్భాలలో మాస్టర్‌దా నిశ్చలత్వము చకితుల్ని గావించేది అందరిని. ఒక పర్యాయం మేము పరారీలో వున్నపుడు తొలిరోజుల్లో అందరూ నిద్రపోతున్నారు. కాని ఆ మంచూ చల్లని చలికి నాకు నిద్రరాలేదు. వాకిలి మీద దబాదబా అనే కొట్టేధ్వనులూ మాకు ఆశ్రయమిచ్చిన ఆ యింటి ముసలామె భయంతో యేడ్చే యేడుపు ధ్వనులూ వినవస్తున్నవి. కిటికీనుంచి చూచేసరికి ఇంటి ముందంతా గూర్ఖా పటాలం నిండివున్నది. మాస్టర్‌దాను లేపి దీపం పెట్టబోగా వద్దని వారించాడు. మమ్ములను అందర్నీ తప్పించుకొని పొమ్మని చెప్పి మెట్లు దిగిపోయినాడు. గూర్ఖాలు మమ్ములను ఆసందర్భంలో గుర్తించలేదు. మేమూ దాటుకున్నాము. కాని అంతటి ప్రమాదకర సందర్భాలలోకూడ యేమాత్రం చలించకుండా నిండుకుండలా వుండడం నేను యెపుడూ చూడలేదు.

మాస్టర్‌దా సమయోచిత బుద్ధికుశలతను గురించి యింకా అనేకం కథలుగా చెప్పుకోడంకూడ విన్నాను. 1925 సంవత్సర ప్రాంతంలో దక్షిణేశ్వరంలోని మా బాంబుల ఫ్యాక్టరీని పోలీసులు తెలుసుకొన్నపుడు ఆ రాత్రే కలకత్తాలో సోవాబజారులోని ఒకమూడంతస్తుల మేడను కూడ చుట్టుముట్టినారు. ఆ మేడలో మాస్టర్‌దా, అతని బృందంవుంటూ, దక్షిణేశ్వరంలో కార్యక్రమాలు జేజరుపుతుంటారు. ఆ యవదియెపుడూ మాగన్ను నిద్రే. ఏమాత్రము కాలిచప్పుడైనా దిగ్గున లేచికూర్చొనేవాడు. పోలీసులు ఇతరులను అరెస్టు చేసుకొనే హడావిడిలో వుండిగా రిప్పుడు లేచి బాణంలా యెగిరిపోయినాడు యెపుడో. వాళ్ళ ప్రక్కనుండానే మెల్లగా దాటుకొని ప్రక్క

విడేశ రాయబారి కాని చరిత్ర

కారుడు కాని, యాత్రికుడు కాని గోలకొండ దుర్గము ముందు నిలుచుండి వీక్షిస్తే మొదలు యాకర్షించేది బాలహిసార్ రాజభవనము. ఉన్నతోన్నతమైన యీ రాజభవనము నుండి ఖుతుబ్‌షాహీ సుల్తానులు ఆంధ్రదేశమందు కొంగ్రొత్త సంస్కృతులను వెదజల్లినారు. అత్యున్నతమైన సౌధముల దాపున విలసిల్లుచున్న మసీదులు, మందిరములు నాటి సంస్కృతిని నేడు మనకందిచ్చే సాధనములు. ఆసంస్కృతి యందు తెలంగాణ ప్రత్యేక అందచందాలు టర్కీ ఇరాని గంభీరాడంబరములతో మిళితమై మిన్న యనుపించుకొన్నవి. తెలంగాణముయొక్క కన్నులకు విందుగొల్పు దృశ్యాలు, సస్యరమను పులకింపజేయు తటాకములు, వాటినొరసికొనియున్న ప్రకృతి సౌందర్య నిలయములైన పర్వతములు, సౌభాగ్యనిలయములైన పంట చేలు, చేలనుండి కమ్మని గొంతెత్తి పాడిన చెలువల పాటలు, ఖుతుబ్‌షాహీ రాజులను ఇనుమయాస్కాంతము నాకర్షించినట్లు ఆకర్షించి వారి హృదయములలో తీయదనమును, సౌందర్యతాముకతను నింపివేసినాయి.

గోలకొండ సామ్రాజ్యము కూలిపోయి దాదాపు రెండు శతాబ్దాలు గడిచిపోయినాయి. అయిన నాటి సంస్కృతీ చిహ్నములు నేటికి యీ దక్కను పీఠభూమిపై విరాజిల్లుతూనే ఉన్నాయి. ఆ సంస్కృతిలో నళింపులేదు. అందులో స్వచ్ఛందమైన అమరత్వం ఉంది. అందులో ఉన్నది ద్వేషంకాదు పరస్పర ప్రేమ. అది ఐక్యతానురాగముల వెల్లువ.

గోలకొండ సంస్థానపుడగు ఖులీ కుతుబ్‌షా బహుమని సామ్రాజ్య చరమ దశలోదక్కనువచ్చి తన ప్రజ్ఞాదురీణత వల్ల గోలకొండకు నుబాదారయ్యెను. బహుమని సామ్రాజ్యము వంశము కాలగర్భంలో కలిసి పోగానే తాను కుతుబ్‌షాహీ సామ్రాజ్యమునకు మూల

మేడమీదికి యెగిరి దూకాడు. పోలీసులు ఆ వెళ్ళింది సూర్జయుడు అని ఆ దాడిలో అతనూ వున్నాడనీ జ్ఞాపకం చేసుకొనేటప్పటికి అతను మాయమైపోయినాడు.

ఆ పోవడంలో అతన్ని యెవరూ గుర్తించలేకపోయినారు. బ్రహ్మాండమైన ఆకారపుష్టిగల మా నిర్మలదాగారినే సామాన్యంగా అందరూ మాస్టర్‌దా అనుకొనేవారు. కాని వర్గాల ప్రజలూ మాస్టర్‌దా యెవరింటిలోకి పోయినా ఆశ్రయమూ, రక్షణా శ్రద్ధలో కల్పించేవారు. తనకుగానీ, తన అనుచరులకుగానీ ఆశ్రయమూ, రక్షణా చిన్నవారల విషయంలో యెంతో ఆసక్తీ, శ్రద్ధా చూపేవాడు. 1932వ సంవత్సరము చివరి రోజులలో పోలీసువారి శ్రద్ధ, పట్టుదలలూ మమ్ములను పట్టుకునే విషయంలో క్రమేణా సన్నగిల్లసాగింది. రెండు సంవత్సరాలు పూర్తిగా అన్వేషించినారు. రెండు సంవత్సరాలు వెతికినా సూర్జయాసేనుడు దొరకకపోవడంతో అతను ఆ జిల్లా ప్రాంతాలు వదలి పారిపోయి వుంటాడని నిర్ధారణ చేసుకున్నారు. అందుకే వేటాడడం వల్చబడిపోయింది. కాని పొహర్తాలీ దాడి జరిగినేనూ, మా ప్రీతీ ఇద్దరము పోలీసులకు చిక్కకుండా దాగివున్న రోజుల్లో మాస్టర్‌దా తప్పకుండా చిటగాంగ్ ప్రాంతాల్లోనేవున్నాడని తేల్చుకున్నారు గట్టిగా. మిలిటరీ దళాలను యితర ప్రాంతాలనుంచి రప్పించి, ప్రతి కొండ కూనే పల్లె నిండా నింపిపెట్టారు. ప్రతి పొదుమూ మాస్టర్‌దాను చిటగాంగ్ పరిసరాలు దాటి వెళ్లిపోవలసిందని బ్రతిమిలాడినారు. దానికాయన "ఈ నా రహస్య ఉద్యమమంతా యిక్కడ ఒక బలిష్ఠమైన సంఘాన్ని స్థాపించడానికే. నేను రంగంనుంచి పారిపోయినా, ప్రాణాలు మాత్రం దక్కించుకోం మనేది నాకు బాగా తోచదు. ఏం? ఎందుకలా చేయాలోకూడ నాకు అవసరం కన్పించడంలేదు. దానినుంచి యేమైనా ప్రయోజనం సాధిస్తామా? మన వుద్యమ లక్ష్యసిద్ధికి అదియేమైనా ప్రయోజనకారి అవుతుందా? అన్నారు.

అపుడు 1933 వ సంవత్సరం ఫిబ్రవరి మాసపుగోజులు. నేనూ,మాస్టర్‌దా యిద్దరమూ ఒక నిర్ణీతమైయుండిన పని మీద చెర్లుచున్నాము. నేను నుందు నడుస్తున్నాను. కొన్ని గజాల దూరమైనా నడిచామో లేదో బులెట్ల కాల్పుల ధ్వనులు మీదమీద మాకు సమీపించడం వినబడింది. పోలీసు దళం మమ్ములను చుట్టుకొనేట్టుగా తోచింది. మా వాళ్ళలో ఒక పిల్లవానికి తలకు దెబ్బతగిలి పడిపోవడం గూచి చెనక్కు పారిపోదామని ప్రయత్నించేశాను. దగ్గర్లోనేవున్న ఒక

(4 వ పేజీ చూడుడు)

చరిత్రలో గోలకొండ అధ్యాయం

మూలం: శ్రీ సాదతలీఖాన్

అనువాదం: శ్రీ ఎం. వీరయ్య

పురుషుడయ్యెను. బహమనీ రాజులు దక్కనుదేశ సభ్యతా సంస్కృతులు స్వీకరించిరి. కాని కుతుబ్‌షాహీనంశీయులు వాటిని యలవరచుకొని తమవిగా చేసికొనిరి. అందువల్ల నొక అర్ధ శతాబ్దకాలంలోనే గోలకొండ ఆంధ్ర రాజధానిగా రూపొందకల్గింది. కుతుబ్‌షాహీలు తెలంగాణమును తమ గృహముగా ఏర్పరచుకోవడమే కాక దాని సభ్యతా సంస్కృతుల వలవరచుకొని వేష భాషల్లోకూడ తెలంగాణమును అనుసరించిరి. వారు తెలుగు భాషనభ్యసించి పోషించిన యభిమానులుకూడ. గోలకొండ సామ్రాజ్య విద్యావిభవము, వైభవైశ్వర్యములు ప్రపంచ నలుమూలలకు ప్రాకిపోయెను. గోలకొండ ప్రజలన్న సంస్కృతిలో ప్రపంచమందు సాటిలేని మేటివారు. ఆసియా దేశపు పర్తక యాత్రికులు గోలకొండకు రాదాడగిరి. ఫ్రాన్సు దేశపు యాత్రికులగు బర్నియరు, టూర్నియరు గోలకొండ వైభవమును గురించి ఈ విధముగా ప్రశంసించిరి. "గోలకొండ విద్య విజ్ఞానములకు నిలయము, లక్ష్మీదేవికి ఆటపట్టు సభ్యతా సంస్కృతులకు కాణాచి."

గోలకొండ సామ్రాజ్యమునకు వైభవోపేతమైన యుగము ఇబ్రాహీమ్ కులి కుతుబ్‌షా సింహాసనాసీనతతో ఆరంభమవుతుంది.ఇబ్రాహీంకుతుబ్‌షా తన సోదరుడగు జమ్షీద్‌కుతుబ్‌షా కాలములో విజయనగర సామ్రాజ్య చక్రవర్తులగు రామరాజు వద్ద తలదాచుకొనెను. రామరాజు ఇబ్రాహీమ్‌ను ఏడు సంవత్సరాలవరకు తరగని యాదర సత్కారములతో యాదరించెను. అందువల్ల ఇబ్రాహీం తెలుగు సంస్కృతులను ఆకళింపుజేసికొని గోలకొండ సామ్రాజ్యమందు ఇరాని సంస్కృతులు మిళితంచేసి నవీన సాంస్కృతిక పుంజములను వెదజల్లెను. ఇబ్రాహీం సుల్తాను తెలుగు భాషా పోషకుడేకాదు దానిని స్వయముగా నభ్యసించినవాడు. ఈసుల్తాను కాలంలో తెలుగు సాహిత్య వీధి కొంగ్రొత్తశోభదాల్చెను. ఈకాలంలో గంగాధర కవి "తపతీ స్వయంవరోపాఖ్యానము" అను కావ్యమును రచించెను. ఈయన కాలమందే పటన్ చెరువు సుబాదారైన అమీరుఖాను నాస్థాన కవియైన పొన్నగంటి తెలగనార్యుడు యయాతి చరిత్రము రచించెను. ఆంధ్ర సాహిత్యమందాతనికి విశిష్టమైన స్థానముకలదు.

ఇబ్రాహీమ్ కుతుబ్‌షా వల్ల విద్యావిజ్ఞానములకేకాక తెలంగాణ సౌందర్య లక్ష్మికి ఆలవాలమయ్యెను. నేటికి వారు కట్టించిన తటాకములు వారి కీర్తిని చాటుచున్నవి.

జంట నగరముల మధ్యనున్న హుసేనుసాగరము వారి స్మృతిచిహ్నం జంట నగరముల సౌందర్యమును ఇనుమడిస్తున్న సాగర సాధనము. హైదరాబాదు నగరమందు నేడు "పురాణ పూలు" అని పిలువబడుచున్న మూసుకుంద నదిమీది మొదటి వంతెన ఈ సుల్తాను నిర్మితము. రెండు ప్రేమైక జీవుల వియోగమందలి పరితాపం ఈ వంతెనకు పునాది రాయి. ఆప్రేమైక జీవుల సమాగమ చిహ్నమే నదీ తటముల సమాగమ చిహ్నమైన వంతెన.

ఈ వంతెన యువరాజైన మహమ్మద్ ఖులికుతుబ్‌షా మరియు "చదలమ్" వానియైన భాగ్యమతిదేవి వియోగ సమాగమ చిహ్నము. ఇబ్రాహీం ఖులీకుతుబ్‌షా కాలములో నేడు హైదరాబాదు నగరం ఉన్నచోట ముక్కుంద ఆవతలి గట్టున చదలమ అను గ్రామముండెను. ఆ గ్రామవాసినియే ఖులీకుతుబ్‌షా మనోహారిణి, హృదయేశ్వరియైన భాగ్యమతిదేవి. ఖులికుతుబ్‌షా తుణమైనను భాగ్యమతీదేవి ఎడబాటు సహించలేక దివారాత్రములు భాగ్యమతి సన్నిధానమందే ప్రేమసుధను తనివితీర గ్రోలుచుండెను. సుల్తానైన ఇబ్రాహీమ్‌కు ఇది తెలియుగానే యువరాజును కోట దాటకుండజేసెను. టర్కీదేశపు అన్నుల మిన్నలగు అందాల బరిణలగు యువతీ లలామలను యువరాజు విలాసార్థము సౌధమందుంచెను. అయినను కుతుబ్‌షా భాగ్యమతిని మరువలేదు. ఒకనాటి రాత్రి ఆకాశమంతా మేఘావృతమై కుంభవృష్టి కురిసెను. ముక్కుందానది పొంగి పారలెత్తి ఉప్పొంగి తరంగాలతో ప్రవహించుచుండెను. ముక్కుంద ప్రవాహఘర్జనను ఖులీకుతుబ్‌షా ప్రేమనుద్దీపింపజేసెను. కోటపైనుండి చూడగా చదలమ గ్రామ చిహ్నమై

వికచమైనవి ఎల్లని పూలు కావలి, పరిమళభరితమైన శైల దీప కళికలు".

వసంతరాగానే గోలకొండసౌందర్యమునుఇనుమడించడానికి వసంతపుష్పములుబిగసించేవి. పొదుపాగారి జీవితం రసభరితమయేది. వసంతోత్సవాలలో సుల్తాను స్వయముగా పాల్గొనేవాడు. వసంతునికిస్వాగతమిస్తూహృదయమును పులకరింపజేస్తూ ఎన్నో గీతాలాపనలను చేసియున్నాడు. నేటికిని గోలకొండ చెరువు సమీపమున కామదహనము నాడు మహమ్మద్ ఖులీ కుతుబ్‌షా స్మరణార్థము ఉత్సవము జరుగుచునే యున్నది.

మహమ్మద్ ఖులీ కుతుబ్‌షా పెళ్ళిళ్ళు మొదలగు ఆచార వ్యవహారములపై అనేక గీతములను వ్రాసినాడు. మహమ్మదీయ సాంప్రదాయానుగుణాలైన యీ గీతములు నేటికీ పెళ్లిళ్ళలో అక్కడక్కడ వినబడుతాయి. మహమ్మద్ ఖులీ యుగం గోలకొండ చరిత్రలో ఒక స్వర్ణయుగం. మీర్ జుమిన్, మీర్జా అహమద్, తల్బీరు సాహెబులాటి సేవ్వరులు, అమీరురావు, ధర్మారావులాటి పరిపాలనాదక్షులు ఈయన యాస్థానము నలంకరించి సామ్రాజ్య వైభవమునకు తోడ్పడిరి.

మహమ్మద్ ఖులీ తర్వాత ఖులీ అల్లుడైన మహమ్మద్ కుతుబ్‌షా సింహాసన మలంకరించి భూదేవి భారము సడలించి ప్రజలను తనకన్న బిడ్డలవలె పరిపాలించెను. ఈ మహనీయుని కీర్తి దిగంతముల వ్యాపించెను. ఖులీ కుతుబ్ కాలముబాడు పుష్పించిన సాంస్కృతిక సౌరభము కుతుబ్‌షా కాలముబాడు వ్యాపించి ప్రపంచ వాయువును సుగంధభరితముజేసెను. దేశమంతయు సుభిక్షమై విజ్ఞానభరితమయ్యెను. హైదరాబాదులోని మక్కామసీదు యీ మహనీయుని కళాపిపాసకు నిదర్శనము.

గోలకొండదుర్గమందలి కటోర హవుజు ప్రక్కని చెరువు దీని నిర్మితము. ఈ హవుజుపైని గీతములు సుల్తాను సభయందు గానము చేయబడుచుండెను.

మహమ్మద్ కుతుబ్‌షా తర్వాత ఆయన కుమారుడు అబ్దుల్లా కుతుబ్‌షా కాలమందు మొగలాయి ప్రభువులు అహమద్ నగరమును విజాపురమును జయించి గోలకొండను కబళింపజూచిరి. ఆ సమయమున గోలకొండ సంస్కృతిని నాటి రాజమాతకాపాడెను.

హయాత్ బక్షి బేగంగారి సంస్మరణమే మొహర్రిమందలి ఆయిదవ తేది నాటి లంగరు. ఈ లంగరు సంవత్సరముల తరబడి నగరంలోను, పల్లెటూళ్ళలోను ప్రజానీకం జరుపుకొనిరి. దాని పూర్వగాథ ఇది. ఒకనాడు అబ్దుల్లా కుతుబ్‌షా ఏనుగుసెక్కి స్వారి వెడలెను. ఆ ఏనుగు పొదుపాతోపాటు ఆడవులబట్టి పోయెను. రోజులు గడచిపోయెను. అయినా అబ్దుల్లా జాడజబాబులేదు. రాజమాత విచారమునకు మేరలేదు. ఆ తల్లి మహమ్మదీయదైవమగు హుసేనుకు యీ విధముగా మ్రొక్కుకొనెను. "వీరస్వర్గమందిన వీరకులావతంసా నీచరణ కుమారుని (అబ్దుల్లాను) భద్రముగా రాజభవనము చేర్చుము. నీకు లంగరువేసి 40 మణుగుల బంగరు గొలుసు చేయించివైచెదను"అనుకున్నటులజరిగెను.మ్రొక్కులు చెల్లించెను. మదపుటేనుగు పొదమందు బంగారు కడెముపేసి రాజభవనము నుండి పొదచాటిదైపు వచ్చిభజించెను.

అబ్దుల్లా కుతుబ్‌షా కాలములో ఎన్నో మార్పులు మొగలులు గోలకొండపై దాడిచేసిరి. అయినను సంధి కుదుర్చుకొనలేదు. చివరికి అబుల్ హసన్ తానీషా కాలములో గోలకొండ వారి వశమయ్యెను. అబుల్ హసన్ కాలములో తెలంగాణంలోని పెద్దపెద్ద భూస్వాములు పెద్ద పెద్ద పదవుల నధిష్ఠించిరి. అక్కన్న మాదన్నలు నాటి సుప్రసిద్ధ రాజతంత్రజ్ఞులు. చిట్టచివరికి మొగలులు 17 వ శతాబ్ది మధ్యకాలమున గోలకొండను 8 మాసములు ముట్టడించిరి. అయినను నుల్తాను లొంగిపోలేదు. చివరికి మొగలులు ప్రభుద్రోహియగు సొగదళవాయిని వశముచేసికొని కుట్ట పన్నిరి. తన్మూలంగా మొగలాయి సేనలు రహస్య ద్వారముగుండా కోట లోనికి ప్రవేశించెను. తానీషా సైన్యము కన్నిదూపెను. ప్రభుభక్తి పరాయణుడైన అబ్దుల్ రజాక్‌లారి దేహము రక్తమయమై ఖండఖండములుగా తెగువరకు పోట్లాడెను. అయినను కోట మొగలాయి ప్రభువుల వశమయ్యెను. లారిలాంటి ప్రభుభక్తి పరాయణులు మరికొందరున్న గోలకొండ సభ్యతా సంస్కృతులు ప్రపంచమున మనేటివి. అయినను నేడు అవి నామమాత్రావశిష్టములు.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

3-4-1960 ఆదివారము నుంచి 9-4-1960 శనివారము వరకు

గ్రహగతి: కన్యలో రాహువు - ధనుస్సులో శని, గురులు - కుంభములో కుజ, బుధులు 3 వరకు శుక్రుడు - మీనములో రవి, కేతువులు- 4 నుంచి శుక్రుడు - మిధున, కర్కాటక, సింహములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము లాభముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. కార్యజయము ఒనగూడుతుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. సంతాన యోగక్షేమములు మేలుగా ఉంటవి. కాని క్లేశము, కుటుంబ అరిష్టము, ధన వ్యయము సంప్రాప్తమవుతవి. 3 వరకు ఇనుమడించిన సంతోషము 4 నుంచి బిళ్వగ్యము 3, 4 తేదీలు మంచివి. అశ్విని - రాజకీయ వ్యవహారభీతి, 6 బంధుదర్శనము శరీరశ్రమ, 7 ఇష్టమిత్రగోష్ఠి శరీరపీడ. భరణి-రాజకీయ వ్యవహారాటంకము, 7 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము, ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శ్రమ. కృత్తిక - నాటకాది చిత్రవిచిత్రములయందు ఆసక్తి, 3 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి, 7 బంధుదర్శనము సత్కథాశ్రవణము, 8 ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ.

వృషభం:

కృత్తిక 2,3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ఆనారోగ్యముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. శత్రువులు నశించిపోతారు. కాని ద్విగుణీకృతమైన హాని, దుఃఖము, ధననాశము సంప్రాప్తమవుతవి. 3వరకు అనమానము 4 నుంచి సంతోషము 5, 6, 7 తేదీలు మంచివి. రోహిణి- యత్నకార్యదీక్ష, 3 బంధుదర్శనము ధనసిద్ధి, 4 ఇష్టమిత్రగోష్ఠి కామచింత, 8 బంధుదర్శనము జ్యోతిష విద్యాప్రసంగము. ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. మృగశిర-యత్నీకృత కార్యసాధనము, 4 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ. ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము, 8 బంధుదర్శనము' వర్తకజన స్నేహము, 9 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

మిధునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము సుఖముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని కలహము వ్యయము, కార్యవిఘ్నము, దండుగలు సంప్రాప్తమవుతవి. 3 వరకు స్త్రీలాభము 4 నుంచి అవమానము. 8, 9 తేదీలు మంచివి. ఆర్ద్ర- నూతనకార్య నిర్మాణము, 4 బంధుదర్శనము సుఖభోజనము 5 ఇష్టమిత్రగోష్ఠి మధుర పదార్థ భక్షణము, 9 బంధుదర్శనము, ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి వినోద క్రీడాసక్తి. పునర్వసు - స్వప్రజ్ఞా కార్యాలోచనము, 5 బంధుదర్శనము అధికవ్యయము. ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ, 9 బంధుదర్శనము, ధనలాభము.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సౌఖ్యము ఇనుమడించియుంటుంది. కాని దరిద్రదశ, కలహము, భీతి, దుఃఖం సంప్రాప్తమవుతవి. 3 వరకు ఇనుమడించిన భీతి 4 నుంచి స్త్రీలాభము. పుష్యమి- వంచకులైన మిత్రులవల్ల మోసము, 5 బంధుదర్శనము అమితాహార భక్షణము, 6 ఇష్టమిత్రగోష్ఠి, బద్ధకము. ఆశ్లేష-కించిద్ధన లాభము, 6 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము. ఇష్టమిత్రగోష్ఠి మత్తు.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది సంపత్ప్రదమైన కాలము. కాని ఆనారోగ్యము, వ్యసనము, పీడ, హాని, ఇనుమడించిన కలహములు సంప్రాప్తమవుతవి. 3 వరకు క్లేశము 4 నుంచి భీతి. మఘ- ప్రాణమిత్ర వైషమ్యము, 6 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ, 7ఇష్టమిత్రగోష్ఠి, ఘోర భీతి. పుబ్బ- ధన విషయమై ప్రయత్నము, 7బంధుదర్శనము, మృదుమధుర పదార్థ భక్షణము, ఇష్టమిత్రగోష్ఠి, విచిత్రవస్త్ర సందర్శనము. ఉత్తర- రాజకీయ వ్యవహార జయము, 3 ఇష్టమిత్రగోష్ఠి, వింతవార్తలను వినుట, 7 బంధుదర్శనము, సంఘములో గౌరవము, 8 ఇష్టమిత్రగోష్ఠి, నిర్మల మనస్సు.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఆభరణప్రాప్తి యుండగలదు. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని శారీరకముగా, మానసికముగా అస్వస్థత, క్లేశము, విడువని వ్యయము, ద్విగుణీకృత భీతి సంప్రాప్తమవుతవి. 3, 4 తేదీలు మంచివి. హస్త- రాజకీయ వ్యవహార జయము, 3 బంధుదర్శనము, ధన వ్యవహారములో ఆలోచన, 4 ఇష్టమిత్రగోష్ఠి, అన్యసహాయాపేక్ష, 8 బంధుదర్శనము, క్రయవిక్రయ నైపుణ్యము, ఇష్టమిత్రగోష్ఠి. ఉల్లాసము. చిత్త-మిత్రజనసహాయము, 4 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, సాహసకార్యాచరణము, 8 బంధుదర్శనము, లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట, 9 ఇష్టమిత్రగోష్ఠి, కేళీలోలత్వము.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. సంతోషము ఆవిచ్ఛిన్నముగా ఉంటుంది. శత్రువులు నశించిపోతారు. కాని ఆపద, హాని, దరిద్రదశ, వైకల్యము సంప్రాప్తమవుతవి. 3 వరకు సుఖము 4 నుంచి క్లేశము. 5, 6, 7 తేదీలు మంచివి. స్వాతి- స్వాధికారాభివృద్ధి, 4 బంధుదర్శనము, రాజజన సల్లాపము, 5 ఇష్టమిత్రగోష్ఠి, స్వకార్యానుకూల్యము, 9 బంధుదర్శనము; మానసోల్లాసము, ఇష్టమిత్రగోష్ఠి, కేళీవిలాసము. విశాఖ- పరిస్థితులు మారుట, 5 బంధుదర్శనము, కృషి విషయమై ఆలోచన, ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము, 9 బంధుదర్శనము, సంగీత సరసల్లాపములు.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము, లాభము ఇనుమడించియుంటుంది. కాని హాని, శత్రుభీతి, క్లేశము, చిత్తచాంచల్యము సంప్రాప్తమవుతవి. 3 వరకు ఇనుమడించిన శుభము 4 నుంచి సుఖము. 8, 9 తేదీలు మంచివి. అనూరాధ - ఆకస్మిక ధనవ్యయము, 5 బంధుదర్శనము, అప్రియవార్తాశ్రవణము; 6 ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము. జ్యేష్ఠ- ఆత్మబంధు వైషమ్యము, 6 బంధుదర్శనము, చంచల మనస్సు, ఇష్టమిత్రగోష్ఠి, తొందర మాటలు.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము లాభముతో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని విరోధము, హాని, ఆపద, త్రిప్పట, విడువని వ్యయము, లోకుల చూపులో చులకన యగుట సంప్రాప్తమవుతవి. 3 వరకు సౌఖ్యము 4 నుంచి శుభము 3, 4 తేదీలు మంచివి. మూల- యుక్తీకృత కార్యాలస్యము, 6 బంధుదర్శనము, పుణ్యకర్మాశ్రవణము, 7 ఇష్టమిత్రగోష్ఠి, మందవ్యవహారములు. పూర్వాషాఢ - భూసంబంధ వ్యవహారములందు ఆలసట, 7 బంధుదర్శనము, దూర వార్తాశ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి, చపలత్వము. ఉత్తరాషాఢ - నూతన వ్యాపార ప్రయత్నము, 3 ఇష్టమిత్రగోష్ఠి, ఘనకార్య ప్రయత్నము, 7 బంధుదర్శనము, దేవతాభక్తి, 8 ఇష్టమిత్రగోష్ఠి, శుభవార్తా ప్రసంగము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. కాని శోకము, దుఃఖము, విడువని వ్యయము సంతాపము సంప్రాప్తమవుతవి. 3వరకు ఆదృష్టము 4 నుంచి ఇనుమడించిన సౌఖ్యము. 8, 9 లు తప్ప తక్కిన అన్ని తేదీలూ మంచివే. శ్రవణం- ఆకస్మిక రాజసన్మానము, 3 బంధుదర్శనము ధనవిషయమై ప్రయత్నము, 4 ఇష్టమిత్రగోష్ఠి తొందర పనులు, 8 బంధుదర్శనము, శుభవార్తలనువినుట ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. ధనిష్ఠ- సంగీత సాహిత్యాది కళలయందు అభిరుచి, 4 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి ఉష్ణము లేక జ్వరపీడ 8 బంధుదర్శనము నాట్యదర్శనము, 9 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర, 1,2, 3 పాదములు.

ఈ వారము నష్టముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని అపరాధము, ఖేదము, నిర్బంధ పరిస్థితి, భీతి సంప్రాప్తమవుతవి. 3 వరకు ఆరోగ్యము 4 నుంచి ఆదృష్టము. 3, 4 లు తప్ప తక్కిన అన్ని తేదీలూ మంచివే. శతభిషం - సంగీత సాహిత్య సరసల్లాపములయందు ఆసక్తి, 4 బంధుదర్శనము సత్పురుష సహవాసము, 5 ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము, 9 బంధుదర్శనము అన్యస్థల నివాసము ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసౌఖ్యం. పూర్వాభాద్ర- ప్రయత్నముతో కార్యసాధనము, 5 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము, 9 బంధుదర్శనము పుణ్యపురుష సందర్శనము.

మీనం:

పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము ఆనారోగ్యముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. ఆనారోగ్యము, సంతాపము, వైరము, స్థానచలనము, ధననష్టము, ద్విగుణీకృతభీతి సంప్రాప్తమవుతవి. 3 వరకు ఐశ్వర్యము 4 నుంచి ఆరోగ్యము. 8, 9 తేదీలుమంచివి. ఉత్తరాభాద్ర- అకారణ శత్రుత్వము, 5 బంధుదర్శనము వ్యర్థముగా తిరుగుట, 6 ఇష్టమిత్రగోష్ఠి వృథాశ్రమ. రేవతి-విచిత్ర వస్తులాభము, 6 బంధుదర్శనము కఠిన సంభాషణ ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చిన పని చెడుట.

దేశ రక్షణకు సర్వదా సంసిద్ధంగావున్న

భారత వైమానిక దళం

[వింగ్ కమాండర్ వేద్ పి. భాసిన్]

భారత వైమానిక దళం యీవార 27 వ వార్షికోత్సవం జరుపుకుంటోంది. ఈ వార్షికోత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్యముంది.

పరిమితులేమైన్నప్పటికీ, భారత వైమానిక దళం, గతంలో, ఎంతో అనుభవంగల సాయుధశాఖగా విభిన్న రంగాలలో గణనీయంగా పనిచేసింది. కాశ్మీరు రక్షణలో అయితేనేం, హైదరాబాదులో పోలీసు చర్యలో అయితేనేం, దేశ విభజనానంతరం లక్షలాది కాందిశీకులకు సహాయపడడంలో నేమి, జాతీయ నిర్మాణ కార్యక్రమాలు సాగించడంలోనేమి వైమానిక దళం నిర్వహించిన పాత్ర అన్ని వర్గాల ప్రజల సౌహార్దాన్ని పొందింది.

ఈ మధ్యనే జరిగిన పునర్వ్యవస్థీకరణ అనంతరం, యీ దళం మరింత సమర్థంగా తయారయింది. ఈ వార్షికోత్సవ శుభ సందర్భంలో, యీ దళం దేశానికి సర్వదా, అన్ని పరిస్థితులలోనూ సేవచేయడానికి సంసిద్ధంగా వుందని పునరుద్ఘాటిస్తోంది.

భారత వైమానిక దళం 1933 ఏప్రిల్ 1 వ తేదీన అవతరించింది. అప్పట్లో యీ దళానికి నాలుగు పాతకాలపు వాపిటీస్ విమానాలు మాత్రమే వుండేవి. ఆరుగురు ఆఫీసర్లూ, 19 మంది హవాయ్ సిపాయిలూ వుండేవారు. అప్పటినుంచి యీ దళం నెమ్మదిగా అభివృద్ధి చెందుతూ వచ్చింది.

వైమానిక దళం ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతూ వచ్చినా, ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో కాని యిది చెప్పుకో దగినంతగా అభివృద్ధి చెందలేదు. 1939 లో వైమానిక దళమంటే 16 గురు ఆఫీసర్లూ, 269 మంది వైమానికులూ, పూర్తిగా పాతబడిపోయిన వాపిటీస్ విమానాలూను. ద్వితీయ ప్రపంచ యుద్ధం తొలి సంవత్సరాలలో మిత్ర రాజ్యాలకు పరాజయం తటస్థించడంతో, వైమానిక దళ విస్తరణకు ద్రోహదం చేకూరింది. 1942 డిసెంబరులో జపాను కూడా యుద్ధంలోకి దూకడంతో వైమానిక దళాభివృద్ధి త్వరితంగా కొనసాగింది. రెండు సంవత్సరాల కాలంలో యిది తొమ్మిది శాఖలుగల దళంగా అభివృద్ధి చెందింది. ఏడు శాఖలు హరికేన్లూ, మిగిలిన రెండింటిలో వెంజెన్స్ డైల్ బాంబర్లూ యేర్పడ్డాయి.

ఈ శాఖ పరిమాణంలో చిన్నదయినప్పటికీ, వనరులు కూడా తక్కువే అయిప్పటికీ ద్వితీయ ప్రపంచ యుద్ధంలో వివిధ రంగాలలో చిరస్మరణీయమైన కృషి సాగించింది. 14 వ సైనిక శాఖ "నేత్ర, కర్ణేంద్రియాలు"గా ప్రసిద్ధికెక్కింది.

ఈ దళం సాగించిన ప్రశంసనీయమైన కృషికి పరిగణనగా, దీనినికూడా "రాయల్" అని వ్యవహరించడం ప్రారంభించారు. (1950 లో భారత దేశం రిపబ్లిక్‌గా మారిన అనంతరం యీ దళం పేరులో రాయల్ అన్న మాట తీసివేశారు). యుద్ధానంతరం జపానుకు పంపిన కామన్ వెల్తు ఆక్రమణ దళంలో భారతీయ వైమానిక దళం తాలూకు పటాలం ఒకటి చేర్చబడింది.

యుద్ధానంతరం, యీ దళంలో రవాణా శాఖ యేర్పడింది. ఇంకా అనేక శిక్షణ, సంరక్షణ శాఖలు కూడా యేర్పడ్డాయి. యుద్ధానికి పూర్వపు పరిస్థితికంటే యిది మేలు కదా. ఏమైనా, దేశావసరాలకు తగినట్లుగా యీ దళం అభివృద్ధి సాగలేదు.

అయితే, యుద్ధానంతరం వైమానిక దళం విస్తరణ కార్యక్రమంపై కంటే వైమానిక దళంలో అన్ని పదవులలోనూ భారతీయులనే నియమించే కృషిపైనే ఎక్కువగా శ్రద్ధవహించబడింది. ఇది సహజమే. రాయల్ వైమానిక దళం చోదకులు; సాంకేతికుల స్థానంలో భారత సిబ్బందినే నియమించేందుకూ, అన్ని కీలక పదవులకూ తగిన భారతీయ ఉద్యోగులనే నియమించేందుకూ. చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. 1947 ఆగస్టు నాటికి యీ రంగంలో చెప్పుకోదగిన అభివృద్ధి సాధించబడింది. 1954 లో యీ దళం పై మొత్తం ఆధ్వర్యాన్ని అంటే వైమానిక దళం తొలి భారతీయ అధిపతిగా ఎయిర్ మార్షల్ సుబ్రతోతో ముఖర్జీ పదవి స్వీకరించడంతో యీ కార్యక్రమం పూర్తయింది.

దేశ విభజనతో వైమానిక దళానికి పెద్ద దెబ్బతగిలింది. రెండు శాఖలు పాకిస్తానుకు వెళ్లడమే గాకుండా, శాశ్వతమైన వైమానిక దళ కేంద్రాలన్నీ పాకిస్తానులో వుండిపోయాయి. దీనికితోడు, యీ దళం వ్యవస్థీకరణకు సంబంధించిన అనేక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. ఆ తరువాత జరిగిన పునర్వ్యవస్థీకరణ కృషి ఫలితంగా, యీ దళం తిరిగి పటిష్ఠమైనదిగా రూపొందింది. వైమానిక దళం ప్రధాన కార్యాలయంలో వ్యవస్థను మార్చారు. నిర్వాహక, శిక్షణ దళాలను యేర్పాటుచేశారు. 1955 లో సంరక్షణ దళాన్ని కూడా యేర్పాటు చేశారు. కొద్ది నెలల్కితమే తూర్పు వైమానిక దళ శాఖను యేర్పరిచారు.

వైమానిక దళంలో ఆధునికీకరణ కార్యక్రమం క్రమంగా సాగుతూ వచ్చింది. 1933 లో యీ దళం అవతరించినప్పుడు వాపిటీస్ విమానాలు మాత్రమే వుండేవి. ఆ తరువాత హార్టులూ, హరికేన్‌లూ, డకోటాలూ, వెంజెన్సులూ, స్పిట్‌ఫైర్‌లూ, టెంపెస్టులూ వచ్చాయి. 1948 లో వాంపైర్ జెట్ విమానాలువచ్చాయి. ఈనాడు యీ దళంలో ఉన్నవన్నీ యించుమించు జెట్ విమానాలే. ప్రపంచ ప్రసిద్ధమైన తుఫాన్లూ మిస్టియర్లూ, హంటర్లూ, గ్నాట్లూ' కేన్ బేరాలూ మొదలైన మొదటి తరగతి ఫైటర్, బాంబర్ విమానాలు వున్నాయి.

సిబ్బంది శిక్షణ కార్యక్రమంపట్ల కూడా యితోధికంగా శ్రద్ధవహించబడుతోంది. భారత వైమానిక దళం యేర్పరచిన ఫ్లైయింగ్ కళాశాలలూ, గ్రౌండ్ కళాశాలలూ, సాంకేతిక కళాశాలలూ ప్రాచ్య దేశాలలోని అలాంటి కళాశాలలకేమీ తీసిపోవు.

స్వాతంత్ర్యసిద్ధి అనంతరం, మిత్రదేశాలకు వైమానిక దళ సౌహార్ద ప్రతినిధి వర్గాలను పంపడం జరుగుతూ వచ్చింది. వాటివల్ల విదేశాలలో భారత వైమానిక దళం పేరు ప్రతిష్ఠలు యినుమడించాయి. కొరియా ఇండోచైనాలలో శాంతదూతలుగా భారత వైమానిక దళం వహించిన పాత్రి సర్వత్రా ప్రశంసలకు పాత్రమయింది.

స్వాతంత్ర్యసిద్ధి అనంతరం సాధించబడిన అభివృద్ధిలో మరొక ముఖ్యమైన అంశమేమిటంటే జాతీయ వైనిక విద్యార్థి (వైమానిక)దళాలనూ, సహాయ వైమానిక దళ శాఖలనూ ఎక్కువగా స్థాపించడం. ఇవి ద్వితీయ రక్షణ శ్రేణులుగా పనిచేస్తాయనడం నిర్వివాదాంశం. వీటిని క్రమంగా యింకా విస్తృతం చేయడంతో వైమానిక దళాన్ని పటిష్ఠం చేసినట్లు అవుతుంది. దేశ రక్షణ కృషికి దోహదం చేసినట్లు అవుతుంది.

రక్షణ శాఖకు కావలసిన సరుకులను ఉత్పత్తిచేయడంలో కూడా యీ మధ్య చెప్పుకోదగినంతగా అభివృద్ధి సాధించబడింది.

భారత వైమానిక దళం నేడు ఒక సుసంఘటిత దళం పనిచేయడంలో అతి ప్రపంచంలో అద్వితీయం అనడం అతిశయోక్తి కాదు. అనేక సందర్భాలలో, అనేకసార్లు యీ దళం యీ విషయాన్ని నిరూపించింది.

భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని మించి విలువైనది మరొకటిలేదు. అందుకై దేశంపై దురాక్రమణ జరగకుండా సర్వదా మెలుకువతో వ్యవహరించవలసి వుంది. దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు దేశ ప్రజ ఎంతటి త్యాగానికైనా వెనుదీయరు. ఈ దళానికి దేశ ప్రజ సహకారం పుష్కలంగా లభిస్తుంది. భారత వైమానిక దళం దిన దినాభివృద్ధి చెందుతూ అత్యంత సామర్థ్యంతోనూ, పాటవంతోనూ సర్వదా తన విధి బాధ్యతలను నిర్వర్తించగలదు.

జెట్ విమాన చోదకులకు శిక్షణ

(స్క్వాడ్రన్ లీడరు డి. జి. మెకేల్)

ఆకాశ మార్గాన 40,000 అడుగుల ఎత్తున గంభీర ధ్వనితో పయనించే జెట్ విమానంలో ప్రయాణంచేయడం ఆధునిక యువకులకు ఎంతో సరదా. అట్టి సాహసోపేతులైన యువకులు వందలాదిగా ముందుకువచ్చి, వైమానిక దళంలోచేరి కడు సమర్థనీయమైన పాత్రిని నిర్వహించడం ఈనాడు ఎంతో అవసరం.

జెట్ విమానాలలో కులాసా ప్రయాణాలు చేయడానికిగాను తరిఫీదు పోందే వారిలో అధిక సంఖ్యాకులు మన కళాశాలనుంచి బయటకు వచ్చిన యువకులే. జెట్ విమాన శిక్షణ పొందడానికి ఎంతో ఉత్సాహంతోనూ, పట్టుదలతోనూ వచ్చినవారే వారందరు.

జెట్ విమాన శిక్షణ కేంద్రంలో చేరిన తర్వాత మొదటి ఆరువారాలు ఎంతో గడ్డుకాలం అనే చెప్పాలి. గంటకు 400 మైళ్ల వేగంతో 36,000 అడుగుల ఎత్తున ప్రయాణం చేయడానికి విద్యార్థి చోదకులు శారీరకంగానూ, మానసికంగానూ సిద్ధంకావాలి. ప్రతి యువకుడూ విమానాన్ని నడపడం సులభమే అనుకోవచ్చు. దానిని ఆచరణలో అక్కడ ఋజువు పరచవలసి వున్నది.

మొదటి ఆరువారాలు వారికి తీరికనేది వుండదు. వ్యాయామ శిక్షణ, కవాతు, ఆటలు, రాత్రి భోజనాలు, ఉపన్యాసాలతో వారుక్కిరి బిక్కిరి అవుతారు. జెట్ విమాన చోదకుడుగా వుండాలంటే క్రమశిక్షణ, శరీర దార్ఢ్యం అతి ముఖ్యం. వాంపైర్ విమానాలలోనేగాక అనేక యితర విషయాలలో వారికి శిక్షణ యిస్తారు. విద్యార్థి చోదకుడు అతి క్లిష్ట పరిస్థితిలో సైతం చాకచక్యంతో వ్యవహరించడానికి అవసరమైన శిక్షణ యివ్వబడుతుంది. ఆ శిక్షణాకాలంలో నిర్ణీత ప్రమాణాలను అందుకోజాలని దురదృష్టవంతులు కొందరుంటారు. అట్టి వారిని రవాణా విమానాలలో చోదకులుగాను లేక నావిగేటర్లుగాను పంపుతారు. మిగిలినవారు తెల్లవారుఝామునే నిద్రలేచి,బోధనను ముగించుకుని, తెల్లవారడంతోనే విమానాలలో బయటకు వెడతారు. ఒక్కొక్కసారి పగలు పగలంతా పలువిధములైన అభ్యాస శిక్షణ పొందుతారు.

ఆరునెలల తర్వాత ఆ విద్యార్థి చోదకుడు ఉన్నత శిక్షణ దశనుంచి ప్రత్యక్ష శిక్షణ దశను చేరుకుంటాడు. ప్రత్యక్ష శిక్షణలో యుద్ధరంగ విన్యాసాలు, యుద్ధ వ్యూహ రచన, పాము నడకవలె విమానం నడపడం, సురక్షితంగా విమానాన్ని క్రిందికి దింపడం మొదలైనవి నేర్పుతారు. విద్యార్థి చోదకుడు తన అధ్యాపకుని విమానాన్ని కదిలే కెమెరాతో ఫొటోలు తీసి, తాను చేసిన తప్పులను పరిశీలించుకుంటాడు. ఆ తర్వాత అతనికి తన విమానంనుంచి ఆయుధ సామగ్రిని ప్రయోగించడం నేర్పుతారు. తన విమానంనుంచి బాంబులు వేయడం, నాకెట్లు విసరడం, తుపాకులను పేల్చడం నేర్చుకుంటాడు. డేగలాగ తన విమానాన్ని నడుపుతూ ప్రతిదాన్ని అతి సూక్ష్మంగా పరిశీలిస్తూ శిక్షణను పొందాలి.

యుద్ధ విన్యాస శిక్షణ ఆ విధంగా 5నెలలు పొందిన తర్వాత ఆయన అందులో పట్టభద్రుడై యుద్ధ విమాన దళంలో అందరికంటే చిన్న హోదాగల పైలటు ఆఫీసరు అవుతాడు. దానితో జెట్ విమాన చోదక శిక్షణ పూర్తి అవుతుంది.

సుర్జయ శేనుడు

(3 వ పేజీ తరువాయి)

పొదలోకి అపుడే దాటుకున్న మాస్టర్ దావద్దకు పరుగెత్తాను. ఇక్కడి లోతుపాతులు నీకు తెలియవు. అందుకే నీ కోసం కనిపెట్టుకొని వున్నాను. అన్నాడు. వెంటనే అక్కడికి సమీపంలోకి ఒక కుంటలోకి దూకి దాక్కున్నాను. వెనుకనుంచి గూర్ఖాలువచ్చి మాస్టర్ దాను పట్టుకున్నారు. నాకోసమై ఆయన అక్కడ వుండడం ఇంత చేసింది. మళ్ళీ ఆయన దర్శనం నాకు లభించలేదు. తర్వాత అనతికాలంలోనే మాస్టర్ దా ఆచోకి తెల్పిన వాడు రహస్యంగా చంపబడ్డాడు. కాని అతనెవరైనదీ మాస్టర్ దాను యెవరు చంపిందీ తెలిసికూడ యెవరూ స్పష్టంగా చెప్పకపోయినారు.

ఆయన ప్రచ్ఛన్న జీవితపు ఆఖరు రోజులలో భవిష్యత్తును గురించి కొద్దిగా చలించి సంకటబడినాడు. "నేను ఇటీవల కొంచెం మెత్తగా ప్రవర్తించుచున్నానని తోస్తున్నది" అన్నాడు. తనను చూడడానికి వచ్చే వాళ్ళకు కనబడడంలోగూడ యెక్కువ నిర్బంధాలు సడలించుకొని కనిపించడము మేము గమనించాము. క్రమశిక్షణా పటిష్ఠత జారిపోసాగింది. నైతిక ప్రవర్తన సహచరుల్లోని యువకులలో పతనం కాసాగింది. "ఇంక నా రోజులు ముగిశాయి" అనేవాడు. తన లక్ష్యాలూ, కార్యక్రమ విధానాలూ తన జీవితముల గురించి తన స్వీయ చరిత్రనూ, తన తర్వాత కార్యక్రమాన్ని ముందుకు సాగించేవారి సహాయం కోసమని వ్రాయడంలో నిమగ్నుడైపోయినాడు. అది పూర్తి కాలేదు. ఆ కాగితాలన్నీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మాస్టర్ దా పట్టుబడిన తర్వాత మూడు నెలలకు నేనూ, తారకేశ్వర దస్తిదార్ ఇద్దరమూ అరెస్టయినాము. మా ముగ్గురినీ కలిపి నేర విచారణ జరిగింది. నేను జైలుకు వెళ్లిన తర్వాత తప్పకుండా తనను వురితీస్తారన్న నిశ్చయంతో భావి కార్యక్రమ బాధ్యతలను తారకేశ్వరునికి కోర్టులో బోనులో వుండగా అప్పగించినాడు. అన్నీ వివరంగా నేర్పాడు; తారకేశ్వరుని వురితీయరన్న భావంతో. జైల్లో కూడ తారకేశ్వరునితో సుదీర్ఘ సంభాషణలూ, చర్చలూ జరిపేవాడు. వాళ్ళిద్దరిమీదా ప్రత్యేకమైన గట్టి కాపలా ఏర్పాటయింది. కానిగూర్ఖా కాపలాదారులు అతనికి వశమైపోయి రాత్రిళ్ళలో వాళ్ళనుంచిన జైలు వాకిళ్ళుకూడ తీసేవారు.

1933 వ సంవత్సరం ఆగస్టు 14 వ తేది ఉరిశిక్ష తీర్పు చెప్పారు. మమ్ములను నిస్పృహ చెందవద్దనీ, మీ కాళ్ళమీద ధైర్యంగా నిలబడి పని చేయండనీ హైకోర్టులోనూ, ప్రివీకౌన్సిలులోనూ అపీలు చేయబడుతుందనీ తనను వురి తీసేలోగా మళ్ళీ మమ్ములను చూస్తానని నమ్మకం కలిగేలా చెప్పాడు.

1934వ సంవత్సరం జనవరి 13 వ తేదినాడు మాస్టర్ దా ఉరితీయబడినాడు. తర్వాత చాలా రోజులకు రాజసాహీ జైలులో నేనుండినపుడు శాసన నియమాలను వేనినీ లక్ష్యపెట్టకుండా అర్ధరాత్రిపూట రహస్యంగా మాస్టర్ దా ఉరితీయబడినాడనీ, శవాన్నికూడ బంధువులకివ్వలేదనీ, ఆయన ఆత్మజ్యోతి మాత్రం మన వెంట వుండి యెప్పుడూ వుద్యమాన్ని ముందుకు సాగించడానికి ప్రోత్సహిస్తూనే వుంటుందనీ, చిటగాంగ్ బందీలు నాతో వివరించేవాళ్ళు.

మాస్టర్ దా యింక మాకు లేడు అని ఎప్పుడు మాకనుపించలేదు. మా మనస్సులలో యెప్పుడూ ఆయన మూర్తి కనిపిస్తూనేవుండేది. ఆయన సంపాదించి యిచ్చిపోయిన అమూల్య కార్యక్రమాలు తప్పకుండా సాధించి తీరుతా అని నేను ప్రమాణం చేశాను.

1939వ సంవత్సరం మే నెలలో నేను జైలునుండి విడుదలై వచ్చాను. వీధులలో తిరుగుతూ వ్యాపారం చేసుకొనే ఒకడన్నాడు నాతో, "సుర్జయ శేనుని ఉరితీసిన నాడు సూర్యుడేవుదయించలేదు" అని.

బాంబులమీద ఉద్యానవనం!!

లుబ్లిన్ పోలెండ్‌లో అతి ప్రాచీనమైన అత్యంత పెద్ద నగరాలలో ఒకటి. యుద్ధానంతరం 1944 లో అక్కడే తొలి పోలిష్ ప్రభుత్వం నెలకొల్పబడింది; ఈ నగరం మధ్యలో ఓల్డ్‌టౌన్ చౌకులో యుద్ధానికి పూర్వం పోలెండ్‌లోని అత్యుత్తమమైన హోటల్సులో ఒకటైన "విక్టోరియా" హోటలు వుండేది. 1939 సెప్టెంబరులో నాజీలు దానిని పూర్తిగా ధ్వంసం చేశారు. తరువాత ఆ స్థలంలో చిన్న చిన్న దుకాణాలు లేచాయి. యుద్ధానంతరం యీ స్థలంలోని శిథిలాలన్నిటినీ తీసివేసి బాగుచేసి, దానిని ఒక అందమైన ఉద్యానవనంగా మార్చేశారు. అప్పటినుండే గత పదిహేనేళ్ళుగా యీ తోటను ప్రజలు విహారార్థం వుపయోగించుకుంటున్నారు. విశ్రాంతి తీసుకోడానికీ, తమ విరామకాలాన్ని గడపడానికీ అసంఖ్యాకంగా ప్రజలీ తోటకు వచ్చేవారు. అక్కడ రకరకాల ప్రదర్శనలు జరిగేవి, వినోద కాలక్షేపానికదొక కేంద్రమయింది.

గత వేసవిలో యిక్కడొక పెద్ద బజారును నిర్మించడానికి అధికారులు నిర్ణయించారు. పునాదులు త్రవ్వుతుండగా కొన్ని ఫిరంగి గుళ్ళు కనబడ్డాయి. పేలి విధ్వంసం కలుగజేయగల గుళ్లు యింకా ఏమైనా వున్నాయేమో చూడడానికి సైనిక దళాలు రప్పించబడ్డాయి. అవి త్రవ్వకాలు మొదలుపెట్టేయి. ఆశ్చర్యమేమిటంటే నాలుగైదడుగులు లోతు త్రవ్వగా లోహ పదార్థ

ఇంపైన 6 వ సంయుక్త వారం!

అద్భుతశక్తి గోదరగక థా వస్తువు.

నిత్యకల్యాణంపచ్చతోరణం

భువనచంద్రకథ, మాటలు, పాటలు పినిశెట్టి

తా॥ కృష్ణకుమారి, చలం, గుమ్మడి, కె.వి.ఎస్. శర్మ, రమణారెడ్డి, సూర్యకాంతం, సంధ్య, రాజేశ్వరి మొ॥ వారు నటించినది.

రాజేశ్వర్ రహత్ మహల్

సికింద్రాబాదు. ముషీరాబాదు.

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మరియు మార్కండేయ - వరంగల్.

(Nima) — ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం!

శ్రీ సారథి స్టూడియోస్ వారి

కులదైవం

(హైద్రాబాద్‌లో నిర్మించబడినది)

దీపక్ మహల్ చిత్రా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.

(Trupix) — నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

మహబూబ్ ప్రొడక్షన్స్ వారి:

టెక్నికలర్‌లో ఆన్ (హింది)

(నూతన ప్రింటు)

★ AAN ★

TECHNICOLOR

తా॥ దిలీప్‌కుమార్, నాదిరా, నిమ్మి, ప్రేమ్‌నాథ్, మురాద్, ముక్రి.

సంగీతం: నౌషాద్.

అజంతా - సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

(Nima) — మూవీస్ (ప్రై) లిమిటెడ్ విడుదల.

24 వ సంయుక్త వారము

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య.

రీగల్ శ్రీసాయి టాకీస్ ప్రేమ్

హైద్రాబాదు. బొల్లారం. నల్గొండ.

(Nima) ఆటలు: 3-15, 6-00 మరియు 9-30.

16 వ సంయుక్త వారం!

ప్రేక్షకులమన్ననల నందుకొనుచున్న బి. ఆర్. ఫిలిమ్స్ వారి మరఫురాని మహత్తర చిత్రము.

బి. ఆర్. ఫిలిమ్స్

ధూల్ కా ఫూల్ (హింది)

తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, నందా, మన్‌మోహన్‌కృష్ణ, లీలాచిట్నీస్, దేవిఖరాని & సునీల్‌కుమార్.

దర్శకత్వం: యాష్ చోప్రా. సంగీతం: ఎస్. దత్తా.

దిల్ షాద్ ప్యారడైజ్

హైద్రాబాద్. (ఎయిర్-కండిషన్డ్) సికింద్రాబాద్.

ఆటలు: 3-15, 6-15, మరియు 9-30 గం॥

మరియు లక్ష్మి- నాందేడ్. 3 వ వారము: దీపక్ - లాతూర్

మూవీస్ (ప్రై) లిమిటెడ్ విడుదల.

రేడియో కార్యక్రమం

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఏప్రిల్ 4 సోమవారం

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 వి. వి. శ్రీ ఖం డే: ఖయాల్ ఆనంద్ బైరవ్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1-00 ఎస్. ఎస్. రాజు 1-30 కయూమ్ హుసేన్: సారంగి 1-40 శాస్త్రీయ సంగీత్ 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 హిందీలో కదంబ కార్యక్రమము 7-00 తె-వా, 7-15 కె.ఎమ్. జేగ్: ఘజలే 7-30 ఎ గ్జిస్టెన్షియ లిజాన్ని గూర్చి శివ కె. కుమార్ ఆంగ్లప్రసంగం 7-45 విజయవాడవలె 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 పాదుకా పట్టాభిషేకం రంగస్థల నాటకము (విజయవాడనుండి రిలే) 11-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 ఎస్. వెంకటరామన్ 2-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, జానపద గేయం, గ్రామకథేరి, సంభాషణ, వికాసవీచికలు, జానపద గేయాలు, నీవు ప్రజాళిక, విజ్ఞానతరంగాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, విశేషాలేమిటి? చేయంగల విన్నపములు 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 వేణు కుంజము నుండి పాటలు 9-30 హైద్రాబాద్ ఎ వలె 11-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని, (హైదరాబాదు నుండి రిలే) 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 ఇంజిక్కుడి పిచ్చైకణ్ణు సోదరులు, నాదస్వరం 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాదు నుండి రిలే), 7-45 ఎమ్. వి. రమణమూర్తి, ఎ. రామస్వామి: వయొలిన్ డి. రామమోహనరావు: మృదంగం 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో 9-30 పాదుకాపట్టాభిషేకం, రంగస్థలనాటిక రచన: కీ. శే. పానుగంటి లక్ష్మీనరసింహారావు, నిర్వహణ: బందా కనకలింగేశ్వరరావు, నటీనటవర్గం: శ్రీరేయి: ఎ. కమలకుమారి, మంథర, సర్పిరు హం, దశరథ: అద్దంకి శ్రీరామమూర్తి, రామ: వె. రఘురామయ్య, లక్ష్మణ: బి. వి. బ్రహ్మయ్య, భరత: వెం దు కూరు 11-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మత్స్య పరిశ్రమవల్ల 60 కోట్ల ఆదాయం

దేశంలో ఏటా 10 లక్షల టన్నుల పైచిలుకు చేపలు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రపంచంలో చేపలు ఎక్కువగా ఉత్పత్తి అవుతున్న దేశాలలో ఇండియా ఏడవది. మత్స్యపరిశ్రమవల్ల ఏడాదికి సుమారు 60 కోట్లు జాతీయాదాయం వస్తుందని అంచనా వేయబడింది. చేపలు, చేపలతో తయారు చేసినపదార్థాలు విదేశాలకు విక్రయించడంవల్ల 4 మొదలు 6 కోట్లరు. ల దాకా విదేశీమారకద్రవ్యం లభిస్తోంది.

చేపలుసముద్రాలలోను, నదీముఖాలలోను మంచినీటి తటాకాలూ, సరస్సులలోను లభ్యమౌతున్నాయి. సముద్రాలలో రొయ్యలు, సార్డీన్లు, సాల్మన్లు మొదలయిన రకరకాల చేపలు సమృద్ధిగా దొరుకుతాయి. కోస్తానుంచి సుమారు 6 లేక 10 మైళ్ళ దూరంలో జాలర్లు యీచేపలను పడతారు. దగ్గర దగ్గర 10 లక్షల మంది తెస్తవాళ్ళు యీ వృత్తి సాగిస్తున్నారు. సముద్రములో మొత్తం ఇలా ఏటా 8 లక్షల టన్నుల చేపలు పడుతున్నారు. కాగా, ఇందులో మూడు వంతులు పశ్చిమ కోస్తాలో పట్టడం జరుగుతోంది.

మత్స్యపరిశ్రమను పెద్ద ఎత్తున అభివృద్ధి పరచాలంటే, నాటు పడవలలో యంత్రాలను అమర్చడం, ఆధునిక నౌకలను వినియోగించడం మొదలయిన చర్యలు తీసుకోవలసి వుంటుంది.

నాటు పడవలతో చేపలు పట్టేటెస్తవాళ్ళు మామూలుగా 10 నిలువుల లోతువున్న నీళ్ళలో ప్రశాంతంగా ఉన్న ప్రాంతాలలోనే చేపలవేట సాగిస్తారు. అంతకు మించి ఎక్కువ దూరం వారు సముద్రంలోకి వెళ్ళరు. భారతప్రభుత్వ ట్రాలరు పడవలు, నార్వే ప్రాజెక్టు పడవల సహాయంతో 10 నిలువులకంటే ఎక్కువ లోతు నీళ్ళలోకి వెళ్ళి చేపలు పట్టడానికి ప్రయత్నించగా, అక్కడ పెద్దరకం రొయ్యలు సమృద్ధిగా దొరుకుతాయని తేలింది. కేరళ కోస్తాలో జరిపిన ప్రయోగాలవల్ల 6, 7 గంటలలో 1500 పౌన్‌ల రొయ్యలను పట్టవచ్చునని తేలింది. ఇలాగే కొచ్చిన్, బొంబాయి రేవు ప్రాంతాలలో కూడా యంత్ర చోదితమయిన నౌకల సహాయంతో సముద్రంలోకి వెళ్ళి చేపలను సమృద్ధిగా పట్టవచ్చుననిబుజువయింది

కోస్తానుంచిచాలాదూరంసముద్రంలోకి వెళ్ళి అక్కడ చేపలు సమృద్ధిగా దొరికేదీలేనిదీ పరిశీలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బొంబాయి సౌరాష్ట్ర కోస్తా ప్రాంతాలలో ఇలా సర్వే జరపడానికి 1946 లో బొంబాయివద్ద ఒకస్థావరం నెలకొల్పబడింది. మైసూరు, కేరళ, మద్రాసు, ఆంధ్ర, ఒరిస్సా కోస్తా ప్రాంతాలలో కూడా ఇటువంటి అన్వేషణలు జరిగాయి. బెంగాలు ప్రభుత్వం బంగాళాఖాతం ఉత్తర ప్రాంతాలలో స్వతంత్రంగా ఇలాంటి అన్వేషణలు సాగిస్తోంది. యంత్ర చోదితమైన పడవల సహాయంతో సముద్రంలోకి వెళ్ళి చేపలు పట్టడంలో జాలర్లను శిక్షణివ్వడానికి కోస్తా రాష్ట్రాలన్నిటిలోను సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డాయి.

సముద్రాలలో పడుతున్న చేపలలో దాదాపు సగం చేపలను ఎండబెట్టి ఊరవేయడం జరుగుతోంది. చేపల ఊరవేత పరిశ్రమ ముఖ్యంగా కచ్ లోను, మైసూరు, కేరళ, మద్రాసు, రాష్ట్రాలలోను దక్షిణ కోస్తా జిల్లాలలోనువిర్వహించ బడుతోంది. ట్యూటికోరిన్, కొచ్చిన్, బొంబాయి రేవులనుండి ఊరవేసినచేపలను ఎగుమతిచేస్తున్నారు. ఒక్కట్యూటికోరిన్ నుంచే ఏటాసుమారు 20,000 టన్నుల ఊరవేసిన చేపలు ఎగుమతి అవుతున్నాయి. చేపలనుఎండబెట్టి ఉప్పులో ఊరవేయడానికి మైసూరు, కేరళ, మద్రాసు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు కోస్తావెంట 131 కేంద్రాలను ఏర్పాటు చేశాయి. ఈ కేంద్రాలకు ఉప్పు తక్కువ రేట్లకు సరఫరా చేస్తారు చేపలు ఎండబెట్టడానికి కొబ్బరి పీచు చాపలు సరఫరా చేస్తున్నారు కేంద్రాలకు సమీపంలో గిడ్డంగులను కట్టుకోనిస్తున్నారు.

పట్టిన చేపలను శుభ్రంచేసి, వండి, ఎండబెట్టి, నూరి చేపపొడి తయారు చేస్తారు. ఈ పరిశ్రమ బొంబాయి, కేరళ, మైసూరు రాష్ట్రాలలో చిన్న ఎత్తున సాగుతోంది. మైసూరు, కేరళ రాష్ట్రాలలో సార్డీన్ చేపలనుండి నూనె తీస్తారు. యీ పరిశ్రమ ముఖ్యంగా మాల్వే, మంగుళూరు, టెలిచెరి, తానూర్, కాసనూర్, కోజికోడ్, కొచ్చిన్‌లలో సాగుతోంది కామాయ్ తోలును పదును చేయడానికి, కొవ్వు సారాయిని తయారు చేయడానికి, సబ్బు, క్రిమిసంహారకౌషధాలు, అచ్చు సిరా, రంగులు, వార్నిషుల తయారీలోను చేప నూనెను వాడతారు.

చేపలఎగుమతిని పెంపొందించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. డబ్బాలలో బంగీ చేయబడిన చేపల ఎగుమతిపై టిన్ను రేకులను సరఫరా చేయడానికి ఇటీవల ఒక పథకాన్ని ప్రవేశపెట్టారు. రంగంలోఉన్న దిగుమతిదార్లు, వాడకందార్లు, కోఆపరేటివు సొసైటీలు యంత్ర సామగ్రిని, ఇతర సరుకులను దిగుమతి చేసుకోడానికి సౌకర్యాలు ఏర్పాటుచేయబడుతున్నాయి. భారతదేశంలో చేపలతో తయారు చేసిన కొన్ని పదార్థాలకు కొన్ని విదేశాలలో బాగా గిరాకీ ఏర్పడింది. ఎండబెట్టిన రొయ్యలను బర్మా ఎండబెట్టి ఉప్పులో ఊరవేసిన లేదా ఊరవెయ్యని చేపలను సిలను పెద్దఎత్తున దిగుమతి చేసుకుంటున్నాయి. శీతలీకరించిన రొయ్యలను అమెరికాలో ఇటీవల బాగా గిరాకీ ఏర్పడింది. ముఖ్యముగా త్రివేంద్రం, కొచ్చిన్, కోజికోడ్, మంగుళూరు, బొంబాయిలలో యీ రొయ్యల శీతలీకరణ పరిశ్రమ నిర్వహించబడుతోంది. శీతలీకరించిన రొయ్యలను ఎక్కువగా అమెరికా కెనడాలకు ఎగుమతి చేయడం జరుగుతోంది.

.....

వచ్చే డిసెంబరు నాటికి తృతీయ ప్రణాళిక సిద్ధం కాగలదట

శ్రీ సున్నారాయణ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 1

తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా ఏప్రిల్ మాసాంతం వరకు సిద్ధంచేయబడి సాధారణ చర్చలకు పిలుగా మే రెండవవారంలో ప్రచురణ కాగలదని ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ తెలిపారు. ముసాయిదా తయారు కానుంది 1960 సంవత్సరాంతం వరకు సమగ్ర ప్రణాళిక సిద్ధమగుటకువీలుగా ఆగస్టు, సెప్టెంబర్, మాసాలలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికా సంఘం చర్చలు జరుపగలదనికూడ శ్రీ నారాయణ్ రోడ్ ప్రభుత్వ కళాశాలలో ప్రసంగిస్తూ తెలిపారు

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్- హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఏప్రిల్ 2

(వల్లా ఒక్కంటికి 120 రేర్లు)

దొడ్డు బియ్యం	60-0-0 61-0-0
నెంబర్ వన్	61-0-0 64-0-0
సాంబ , పా॥	75-0-0 80-0-0
కొత్తసాంబర్లు	66-0-0 74-0-0
నూకలు	35-0-0 45-0-0
కరంగల్ సాం. పా॥	88-0-0 89-0-0
కందులుపెద్దవి కొ॥	51-0-0 53-0-0
కందులుచిన్నవికొ॥	45-0-0 48-4-0
మినుములు	51-0-0 53-8-0
సెనగలు	42-12-0 43-4-0
తెల్లం	58-0-0 66-0-0
పెసళ్ళు కొ॥	47-0-0 50-0-0
తెల్లజొన్నలు	45-0-0 46-8-0
పచ్చజొన్నలు	39-0-0 42-8-0
మిరపకాయలు	190-0-0 254-0-0
పసుపు	97-0-0 99-0-0
ఉల్లిగడ్డ కొ॥	9-0-0 14-0-0
చింతపండు కొ॥	60-0-0 99-0-0
నల్లపులవలు	37-0-0 37-4-0
తెల్లనువ్వులు	95-0-0 110-0-0
సజ్జలు	41-0-0 43-0-0
పెద్ద కందిపప్పు	74-0-0 76-0-0
చిన్న కందిపప్పు	65-0-0 67-0-0
సెనగపప్పు	51-8-0 52-0-0
పెసరపప్పు	68-0-0 71-0-0
మినుప పప్పు	70-0-0 71-0-0
ఆముదాలు	70-8-0 71-4-0
లంకపిండి	46-0-0 47-0-0
ఇలాతికాయ బి॥	72-0-0 78-0-0
యెర్రి నువ్వులు	98-0-0 100-0-0
యెర్రి బొబ్బర్లు	49-0-0 54-0-0
(12 రేర్ల మణుగు)	
అల్లం	9-0-0 9-4-0
యెల్లిగడ్డ	4-0-0 7-0-0
పల్కునూనె	19-5-0
ఆలుగడ్డ	3-8-0 4-0-0

ఈప్రకారం ఈ రోజు అయినధరలు వార్తించినాము గిట్టిన సరకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి బంగారాల ధరలు

సముద్రాల రాఘులుగారి చంద్రయ్య దుకాణం

హైద్రాబాద్, ఏప్రిల్ 2

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం:	4890
బంగారం	191-1-0
అశోక్ చిప్స్	181-10-0
సవరను	84 8-0
వెండి కు॥100కి	219-8-0
సిల్లర తు 1 కి	2-8-6

ఖమ్మం రసధుని ఉగాది గోష్ఠి

ఖమ్మం, ఏప్రిల్ 1

గత ఆదివారం స్థానిక వర్తకసంఘ భవనంలో ఖమ్మం "రసధుని" రెండవ సమావేశం జరిగింది.

ఇందులో స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. నారాయణ "మానవుడూ-ఉగాది" అను అంశంపైన జిల్లా పల్లి సిటీ అసిస్టెంటు భండారు పర్వతాలరావు ప్రార్థనేలేస్తే యింట్లో ధరలగొడవ అను అంశంపై ప్రసంగించారు. శ్రీ రుద్రవరం వెంకటేశ్వర్లు, శ్రీ కవి రాజమూర్తి స్వీయకవిత వినిపించారు. శ్రీ పబ్బరాజు గోపాలరావు కథానిక, శ్రీ జి. సూర్యనారాయణ పరిసంగం చదువబడ్డాయి.

ప్రత్యేక కార్యక్రమంగా శ్రీకొండపల్లి వెంకట శేషగిరిరావు వ్రాసిన "లీకటి వెలుగులు" అన్న నవల ఆవిష్కరణ శ్రీ ఇటికాల నీలకంఠరావుచే జరుపబడింది.

అనంతరం శార్వరి సంవత్సర ఫలితాలు శ్రీ ఇటికాల నీలకంఠరావు రచన "సరిపడని-పరిగమలు" రూపకం చదువబడ్డాయి.

సంగీత కార్యక్రమంలో శ్రీయుతులు వి. రామానుజాచార్యులు, సి. హెచ్. రంగాచార్యులు పాల్గొన్నారు. (మా వి)

డాక్టర్ చెడ్డిజగన్

లండన్ ఏప్రిల్ 1

బ్రిటిష్ గయానాలో స్వాతంత్ర్య పోరాటం కొనసాగుతూనే ఉండగలదని ఈ కాలనీ వాణిజ్య పరిశ్రమల మంత్రి డాక్టర్ చెడ్డిజగన్ యిక్కడి నుండి న్యూయార్కు వెళ్ళేముందు ప్రకటించాడు.

2 వ వారం!

పద్మినీ పిక్చర్స్ వారి

వీరపాండ్య కట్టబ్రహ్మన

(గేవాకలర్‌లో) (తెలుగు)



నటీనటులు: శివాజీగణేశన్, జెమినీగణేశన్, యస్. వరలక్ష్మి, పద్మిని, రాగిణి మొ॥

సుభాష్

ముషీరాబాద్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

— శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

లేఖలు

మెట్రిక్యులేషన్ లెక్కల పత్రం ఆర్యా!

ఈసారి ఇచ్చిన ఆంధ్రా మెట్రిక్ లెక్కల పత్రంలో కొన్ని లెక్కలు తప్పులతోను కొన్ని ముక్కుకుసూటిగా లేకుండా ఉన్నవి. కొన్ని భాషాంతరీకరణలో తప్పులవల్ల, కొన్ని ముద్రణాలోపములవల్ల విద్యార్థులుచాలావరకు చెడగొట్టినారు.

1) శివ ప్రశ్నలో "45 మీటర్లుపని పూర్తి అయినది" అని ఉన్నది. తెలుగులో ఆవాక్యముభాషాంతరీకరణము చేయలేదు. ఇది లేనిదే లెక్కచేయడం అసంభవము.

2) ఎబిసిడిఇ అను చతురుభుజమును నిర్మించమనిరి. ఇది ముద్రణాలోపమే కావచ్చు. కానిదీనివల్ల పెద్దలు, పిల్లలు కూడా కంగారు పడిన మాట మాత్రం వాస్తవం.

3) గోళము పాఠ్య ప్రణాళికలో లేదు. ఈ లోపములవల్ల దాదాపు 50 మార్కులు విద్యార్థులు నష్టపోవుచున్నారు. ఈ విషయాలను గ్రహించి అధికారులు పత్రములు దిద్దువారికిగల సలహాల నొసగి విద్యార్థులకు సహాయపడడము అవసరము.

ఇకముందైనాఇటువంటిలోపములు జరుగకుండా చూస్తారని విశ్వసిస్తున్నాను. ఇట్లు

నూకల మధుసూదన రెడ్డి

మహబూబాబాద్

తి. 31-3-60

అతనివంక చూడు

అతనిముక్కు దురదపెట్టును లేదా గొంతు జలుబు చేయును.

అతడు ప్రక్కమీద కూర్చుండును లేదా కిటికీపైపు పరుగెత్తును.

అతడు శ్వాస నిర్బంధమును అనుభవిస్తూ ఉపిరికై ఎగరోజును.

అతని శ్వాస పొట్టిది, శీఘ్రమైనది.

అతని ఉచ్ఛ్వాస కఠినము, దీర్ఘము దగ్గునప్పుడు తెమడ్డును. అతని పెదవులు పాలిపోయినవి.

అతని ముఖము ఒక చరిత్ర చెప్పును.

అది ఉబ్బసము

పూర్తిగనించిన జాలి మరియు ఆదుర్దా, కన్నీరు చాల అగాధమైనది.

దీనిని ఆశ, సంతోషము కలుగునట్లు చేయుము.

నవరత్నకల్ప

శీవించుడు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

నేడే చూడండి! నేడే చూడండి!

"ఫిలిమ్ ఫేర్" బహుమతిపొందిన మహాత్తర చిత్రము.

బిమల్ రాయ్ వారి: సుజాత

తా: సునిల్‌దత్, నూతన్, శశికళ.

సంగీతం: ఎస్. డి. బర్మన్.

మినర్వా సికింద్రాబాదు,

(Nima) ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

4 వ సంయుక్త వారము

మంచి వినోదకరమైన కుటుంబ చిత్రం.

పుష్పా పిక్చర్సు వారి: * పహిలీరాత్ *

తారాగణం: సోహరాబ్ మోడి, లలితాపావర్, సుధేశ్‌కుమార్, నంద, రెహమాన్, జీవన్, శీలాకాశ్మీరి, జానీవాకర్.

దర్శకత్వం: పి ఎల్. సంతోష్. సంగీతం: రవి. నిర్మాతలు: ఏ. ఏ. నదియాద్వాల.

ప్రభాత్ అలంకార్

హైద్రాబాద్. సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) — జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

మాతృప్రేమ వైశిష్ట్యాన్ని చాటే సాంఘిక చిత్రం.

శారదా ప్రొడక్షన్స్ వారి

మాకే అన్నా

(వయోజనులకు మాత్రమే)

నళినీజయవంత్, అజిత్, లలితాపవర్, ఆగా, కమ్మో, నిరంజన్ శర్మ.

నిర్మాత, దర్శకత్వం: ధీరూభాయి దేశాయి.

సంగీతం: సర్దార్ మల్లిక్

ప్యాలెస్ ? ? ?

హైద్రాబాదు. సికింద్రాబాదు.

3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

నేటి నుండి: లిబర్టి - నాందేడ్. (జనరల్ ఫిలిం ఏజన్సీస్ విడుదల)

(Trupix)

4 వ సంయుక్త వారం:

వేలాది ప్రేక్షకుల తన్మయులచేయుచున్న అద్భుత వినోదరస చిత్రము.

దినేష్ ఫిలిమ్స్

సామ్రాట్ పృథ్వీరాజ్ చౌహాన్



(రాణీ సంయుక్తగాథ) (హింది)

నటీనటులు: రాజ్, అనితాగుహ, ఉల్హాస్, సప్రూ, బి. ఎమ్. వ్యాస్, శ్రీమాదీక్, సుందర్, పీలావాత్ మరియు చాంద్ ఉస్మాని.

రాయల్ - హైద్రాబాదు క్రిష్ణా - హైద్రాబాదు

రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

[Trupix] — శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

ప్రకటన

చర్మకార అమ్మకము సక్రమముగా నిర్వహించనందువల్ల అట్టి వారి కోటాలు రద్దుపరచుచు వారి పేర్లు మరియు అడ్రసులను క్రింద పేర్కొనుచున్నాము:- 1. జి. యాదగిరి, 3-5-564, నారాయణగూడ. 2. సత్యనారాయణ, 28-1-391, కోట్ల అలీజా. 3. సిరాజ్ కిరాణ స్టోర్స్, 22-7-708/4 మీర్ ఆలంమండి. 4. సిద్దిక్ జనరల్ స్టోర్స్, 18-4-540 పంజీర్ గంజ్. 5. సద్రుద్దిన్ మహ్మదలి, 15-7-898, బేగంబజార్. 6. శ్రీరామ్‌విలాస్, 1-1-885, రికాబ్ గంజ్. 7. వలీమహమ్మద్, 22-3-665, పురానహవేలి. 8. షిబకాష్ రామ్‌కిషన్, 20-1-317, కోట్ల అలీజ. 9. హబీబ్ కిరాణ స్టోర్స్, 22-2-541/1, పురానహవేలి. 10. లక్ష్మీ నారాయణ్ సీతారామ్, 15-5-15, అఫ్‌జల్‌గంజ్. 11. ఖద్రిస్టోర్స్, 15-2-739 ఉస్మాన్‌గంజ్. 12. జీవరాజ్ జైనారాయణ్, 3-5-1052, నారాయణగూడ. 13. బాలారామ్‌రతన్‌లాల్, 16-4-608, చంచల్‌గూడ. 14. అబ్దుల్‌గఫూర్, 5-3-914, మోజంజాహిమార్కెట్. 15. నరసింహులు, 15-9-278, చమన్. 16. అహమద్ బిన్ సాలె, 28-6-1026, పాలిబండ. 17. జనతాకిరాణ స్టోర్స్, మొగల్‌పుర, 28-2-674/75. 18 జి. ముత్తయ్య, 28-4-922 అండ్ 29, గౌలీపుర. 19. ఎల్. ఎన్. శర్మ, కట్టెలమండి.

సేల్సుడిపార్టుమెంట్,
నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
హైద్రాబాద్—దక్కన్.

ఉచితసలహా

జీర్ణించిన సుఖ వ్యాధులు, అతిమూత్రము, మధుమేహము, శుక్ల నష్టము, పుంస్త్వము తగ్గుట దీర్ఘ జ్వరములు, క్షయ, స్త్రీల సమస్త ఋతుసంబంధమైన వ్యాధులు, ఋతుశూలలు, కుసుమ (తెల్లబట్ట), గర్భిణీవ్యాధులు, పక్షవాతము, కుష్ఠు, ఉబ్బసము, సమస్త అజీర్ణములు, సమస్త పైత్య వ్యాధులకు ఉచితమైనసలహా ఒసంగబడును. మీ యింట నుండియే చికిత్సపొందవచ్చును. కేటలాగు ఉచితము.

1960 కేలండరు కోరువారికి ఉచితముగా పంపబడును.

శ్రీ భుజంగరాయ వైద్యశాల,
తాళ్ళరేవు (తూర్పుగోదావరి)

నేడే చూడండి! నేడే చూడండి!!

* మొదటి ప్రశ్నకు సత్యశీలునకు వున్న సంబంధం ఏమిటి?
* రెండో ప్రశ్నకు చంపకవతికి వున్న సంబంధం ఏమిటి?
* మూడవ ప్రశ్నకు మతివదన చక్రవర్తికి ఏం సంబంధం?

వీటన్నిటికీ సమాధానాలు కావాలంటే

అద్భుత సాహస కృత్యములతో నిండిన చిత్రము

మోడరన్ థియేటర్స్ వారి

సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి

(తెలుగు) చూడండి.

తా॥ గుమ్మడి, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, హరనాథ్, పేకేటి, గిరిజ, దేవిక, బి. ఎస్. సరోజ, మీనాకుమారి, ఛాయ.

దర్శకత్వం: ఎస్. డి. లాల్. పర్యవేక్షణ: టి. ఆర్. సుందరమ్.

కథ: ఆత్రేయ. సంగీతం: కె. వి. మహాదేవన్.

అశోక్ మనోహర్
హైద్రాబాదు. సికింద్రాబాదు.

ఆటల సమయాలు:- 2-30, 6-15 మరియు 10-00 గం॥

లక్ష్మి వరంగల్.

(Nima) —పూర్ణా విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the GolKonda Printing Press Hyderabad [A.P]

నగర వార్తలు

మోటారు బండ్లకు టాక్స్ టోకెన్లు

1960 ఏప్రిల్ 1961 మార్చి సంవత్సరానికి అన్ని రకాల మోటారు బండ్లకు టాక్స్‌టోకెన్లు ఏప్రిల్ 1వ తేదీ నుండి పోలీసు కమిషనరు కార్యాలయములో హైదరాబాద్ నగరానికి చెందిన పన్ను అధికారులచే ఇవ్వబడుతాయి. ఏప్రిల్ 15వ తేదీవరకు జరిమానా లేకుండా పన్నులు చెల్లించవచ్చు. టాక్స్‌టోకెన్లకు దరఖాస్తులు పెట్టుకుంటూ దానితోపాటు కార్లయజమానులు హైదరాబాదు స్టేట్ బ్యాంక్‌లో పన్ను చెల్లించినట్టు చలానాను, మునిసిపల్ పన్ను కూడ చెల్లించినట్లు రసీదును పొందుపరచాలి.

లాకౌట్‌పై నిషేధం

హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మాస్యుటికల్ వర్క్స్ లిమిటెడ్ యజమానులకు, కార్మికులకు మధ్య యేర్పడిన వివాదాన్ని హైదరాబాదు పారిశ్రామిక న్యాయస్థానం తీర్పునకు పంపటం జరిగింది. కాబట్టి ప్రభుత్వం లాకౌట్‌ను కొనసాగించటాన్ని నిషేధించింది.

ఓపెన్ ఏర్ థియేటర్ ప్రారంభోత్సవం

పేట్లబుర్జులోని నగర పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో పోలీసు ఉద్యోగుల రిక్రియేషన్ నిమిత్తం పోలీసుల శ్రమదానంతో నిర్మింపబడిన ఓపెన్ ఏర్ థియేటర్‌కు పోలీసు మన్ కుటుంబ సంక్షేమ సంఘాధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీనంబియార్ మార్చి 31న ప్రారంభోత్సవం జరిపారు. ఈ థియేటర్ నిర్మాణానికి నగర పోలీసు కమిషనర్ శ్రీ బి. ఎన్. కల్యాణరావు శ్రద్ధ గైకొన్నారు. పోలీసులు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా శ్రద్ధవహిస్తున్నందుకు శ్రీమతి లక్ష్మీనంబియార్ అభినందించారు. తరువాత సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. పోలీసు కమిషనర్ శ్రీ నంబియార్ పోలీసు వారిలో ఇంతగా సాంస్కృతిక సామర్థ్యం ఉన్నందుకు తన ఆశ్చర్యాన్ని వెల్లడించారు.

గణేశ్ మెడికల్ హాల్ కేసు

గణేశ్ మెడికల్ హాల్ యజమాని శ్రీ కిషన్ అగర్వాల్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వెయ్యి రూపాయలు జరిమానా లేదా 2 నెలల కఠినశిక్ష విధించింది. శ్రీ అగర్వాల్ జరిమానా చెల్లించారు. గణేశ్ మెడికల్ హాల్ నుండి కలీ మందుల్ని ప్రభుత్వానికి సప్లయిచేసిన నేరానికి యీశిక్ష విధించబడింది. మొదట 7వనగర మేజిస్ట్రేట్ శిక్షవిధించగా శ్రీ అగర్వాల్ అపీల్ చేసుకున్నారు. అప్పుడు అడిషనల్ సెషన్స్‌జడ్జిఆయనను విడుదల చేశారు. ఈ తీర్పుపై ప్రభుత్వం అపీల్ చేయగా హైకోర్టుశిక్షవిధిస్తూ తీర్పునిచ్చింది.

కీల్ పై కాశ్మీరు యాత్రి

హైదరాబాద్‌లోని అమీరుపేట ప్రాంతంలో వసిస్తున్న శ్రీ పి. నారాయణ అను 5వ వత్సరాలయువకుడు ఆదివారం ఏప్రిల్ 3న బయలుదేరి బొంబాయి మీదుగా కాశ్మీరుకు సైకిలు పైయాత్రకు ప్రారంభించారు ఈయన సికింద్రాబాద్ సైన్స్‌కాలేజి ఉద్యోగి. 1957 అక్టోబరులో ఆయనసైకిల్ పై బొంబాయి యాత్రచేసి వచ్చారు.

"దక్షిణ భారతి" తెలుగు సాహిత్య మాస పత్రిక

దక్షిణ భారతి సాహిత్య ప్రకాశ సమితికి శ్రీ వేమూరి ఆంజనేయ శర్మ కార్యదర్శిగా నియమించబడినారు. హైదరాబాదులో పని చేయుచున్న ఈ సమితి పక్షమున హిందీలో "దక్షిణ భారతి" అను పేరుతో సాహిత్య మాస పత్రిక వెలువడుచున్నది. సుప్రసిద్ధ హిందీకవులు, పండితులు అయిన శ్రీ బచ్చన్, మహాదేవి వర్మ, డాక్టరురఘువంశ, విష్ణుప్రభాకర్, ధర్మవీరభారతి సంపాదక సమితి సభ్యులు శ్రీజ్ఞానేంద్ర భట్నాగరు ప్రధాన సంపాదకులు దక్షిణ దేశంలోని సాహిత్యంతోనూ, సంస్కృతితోనూ ఉత్తర దేశంవారికి పరిచయం కలుగునట్లు చేయుటకు ఈపత్రిక కృషి చేయగలదు. ఈ సమితి పక్షమున దక్షిణభారతి అను పేరుతోనే తెలుగులోగూడా సాహిత్య మాసపత్రికను ప్రచురించుటకు నిర్ణయించబడినది.

పోలీసు కమిష్నరు ఇంట చోరీ చేసిన దొంగ పట్టుబడి

నగర పోలీస్ కమిషనర్ ఇంట్లో దొంగతనం చేసిన పూర్వ నేరస్థుడైన నీలం చంద్రయ్యను నేడు నగర పోలీసులు (నేర శాఖవారు) అరెస్టుచేసి దొంగిలింపబడిన వస్తువులను స్వాధీనం చేసుకొన్నారు.

సాహసోపేతమైన ఈ దొంగతనం జరుగగానే నగరపోలీసులు అప్రమత్తులై 5 రోజుల్లో నేరస్థుని పట్టుకొన్నారు. 20 ఏండ్ల వయస్సుగల చంద్రయ్య వరంగల్ కాపురస్తుడనియు, నీటు దుస్తులు వేసుకొని తిరుగుచూ దొంగతనమే వృత్తిగా పెట్టుకొన్నట్లుగా పోలీసులకందిన ఆధారాల ద్వారా తెలుస్తున్నది. చంద్రయ్య ఫరారీలో నున్న సమయమున ఆతని ఇల్లు సోదా చేయగా దొంగిలింపబడిన వస్తువులు దొరికినవి. ఇంకా దర్యాప్తు జరుగుతూనేయున్నది.

రాజేంద్రనగర్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన

ఎమ్మిగనూర్‌లో మరో విద్యాలయం; వ్యవసాయశాఖా మంత్రి వెల్లడి

ఒంగోలు, ఏప్రిల్ 2

టంగుటూరులోని పశువుల సంతలో బహుమతి ప్రచారోత్సవ సందర్భమున వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వము చేయుచున్న కృషిని వివరిస్తూ విద్యారంగంలోకూడా వ్యవసాయ శాఖకు యెంతో ప్రాముఖ్యము యిచ్చుచున్నారనీ అందులకు తాత్కాలికముగా, రైతులకు మారులకు వ్యవసాయవిద్య ప్రవేశపెట్టబడగలదనీ, రాజేంద్రనగర్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకించి, ఒక గ్రామీణ వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు చర్చలుజరుగుచున్నవనీ, అక్కడక్కడ పరిశోధకవిద్యాలయంలు నెలకొల్పబడగలవనీ, కర్నూలుజిల్లా ఎమ్మిగనూరులో ప్రత్యేకముగా ఒక వ్యవసాయ విద్యాలయ స్థాపన జరుగగలదనీ చెప్పారు.

ఒంగోలు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ వరదా నారాయణరావు మంత్రిని కలిసికొని ఒంగోలులో గల నీటి యెద్దడిని వివరించారు.

టంగుటూరుకు వెళ్ళే త్రోవలో గల పెళ్ళూరు వంటచెరువును, మూసీ నదిని మంత్రికి ప్రజలుచూపించి 10 సంవత్సరములనుండి చెరువులు నిండనందున పంటలుపండక నష్టము కలుగుచున్నదనీ, మూసీ నదినుండి ప్రక్కగ్రామములలోగల పంట చెరువులకు నీటివనరులు కల్పించి తోడ్పడవలసినదనీ విజ్ఞప్తిచేశారు.

పశుప్రదర్శన శాలలో జరిగిన బహుమతి ప్రదాన సభకు శ్రీ నలమోతు చెంచురామా నాయుడు (ఎం. ఎల్. ఎ.)అధ్యక్షత వహించారు. సంత సంఘముతరఫున మంత్రికిసన్మాన పత్రములు, పంచరత్నములు సమర్పింపబడెను.

శ్రీ రొండా నారపరెడ్డి ఒంగోలు జాతి పశుపోషణకు, జాతిపశువుల నభివృద్ధికి యీ తాలూకాలో పశుకేంద్రములు స్థాపించి రైతాంగమునకు ప్రోత్సాహమిచ్చి తోడ్పడవలసినదిగా విజ్ఞప్తి చేసిరి.

హర్ష ధ్వానములమధ్య శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఉపన్యసించుచూ హిందూదేశములో కల్ల, ఆంధ్ర రైతులు కష్టించి పనిచేయుచూనియూ, అందులో గుంటూరు జిల్లాలోని రైతులు వ్యవసాయమునందు నిపుణత కలిగినవారనియూ, వీరు తెలంగాణాలో తెలంగాణా రైతులకు చక్కని వ్యవసాయ పద్ధతులు నేర్పినందువలన తెలంగాణారైతులనుగూడా చక్కని వ్యవసాయమునకు అలవాటు పడినారనీ పేర్కొన్నారు

తెలంగాణా రైతాంగము యిచ్చిన పశువుల పట్ల ఉత్సాహస్థితికి రాలేకపోయినారు అన్నారు.

ఈ ప్రదర్శనములో పాల్గొనిన మేలుజాతి పశువులకు మంత్రి బహుమతుల నొసంగిరి. శ్రీ రొండానారపరెడ్డి వందనసమర్పణముతో సభ ముగిసెను, (ప్ర. వి.)

రెండున్నర లక్షల ఎకరాలలో కాఫీ పంట

కల్తీ కాఫీపొడినికనుగొనేవిధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

హోటలలో పండించేపంటలలో కాఫీ ముఖ్యమయినది. భారత దేశములో అరబికా, రోబస్టా అనే రెండు రకాల కాఫీ సుమారు రెండున్నర లక్షల ఎకరాలలో పండిస్తున్నారు. 1957-58 లో దేశంలోని కాఫీ పంట మొత్తం 43000 టన్నులు. అరబికా రకం కాఫీపంట ఆమొత్తంలో మూడింట రెండువంతులు.

కాఫీమొక్కనుంచి గింజలు ఉత్పత్తి కావడానికి సాధారణంగా మూడు నాలుగేళ్ళు పడుతుంది. ఒక్కొక్క కాఫీమొక్కకు సగటున ఒక పౌను గింజలు ఉత్పత్తిఅవుతాయి. కాఫీని ప్రాసెస్ చేయడానికి రెండుపద్ధతులు అనుసరించబడుతున్నాయి. పక్వానికి వచ్చిన ఎర్రగింజనుంచి గుజ్జుతీసివులియబెట్టి, కడిగి, ఎండబెట్టి ప్లాంటేషన్ కాఫీని తయారుచేస్తారు. ఆకాఫీగింజలు ఖరీదు చెర్రికాఫీఖరీదుకంటె ఎక్కువ. అయితే సరుకు నాణ్యంగా ఉంటుంది. కాఫీలో కల్తీ కలిపినదీ లేనిదీ తెలుసుకోడానికి అనేక రసాయనిక పద్ధతులు అమలులో ఉన్నాయి. మైసూరులోని ఆహార వైజ్ఞానికపరిశోధనాసంస్థవారు ఈవిషయంలో ఒక సులభపద్ధతిని కనిపెట్టారు.

ఒక పావు చెంచాడు కాఫీపొడి ఒకకప్పునీళ్లలోవేసి మరగబెట్టాలి. ఆ పొడి కిందకు దిగిపోతుంది. అప్పుడు ఆనీటినితేర్చి తడిగాఉన్న ఆపొడిని ఎండబెట్టి చిల్లులుగల ఒక కాగితము మీద చల్లాలి. అయిదు లేక పదినిముషాల తర్వాతచూస్తే ఆ కాఫీపొడిలో చింతగింజలపొడిగాని, ఈతగింజల పొడిగాని కలిసిఉన్నట్లయితే ఆ కాగితంలోని చిల్లుల పైన ఎర్రటి లేత గులాబీరంగు మచ్చలు ఏర్పడతాయి.

పచ్చికాఫీగింజలకుసువాసనఉండదు కాఫీగింజలను వేయించిన మీదనే ఆ సువాసన వాటికి వస్తుంది. గింజలను వేయించేటప్పుడు వాటికి నల్లటిరంగు రాకుండా బూడిద రంగు వచ్చేటట్లు జాగ్రత్తతీసుకోవాలి

ఒక కప్పు కాఫీలో ఒకమిల్లిగ్రామ్ నియాసిన్ ఉంటుంది. మానవ శరీరానికి అవసరమైన నీటిలోకరిగే పోషక పదార్థాలలో అదిముఖ్యమైనది.నియాసిన్‌తోపాటు కాఫీలో ఈక్రింది పోషక పదార్థాలు కూడ ఉన్నాయి. రిబోఫ్లావిన్, పాంటోథెనిక్ యాసిడ్ క్లోరైన్ ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి 6, విటమిన్ బి 2.

(మొదటిపేజి తరువాయి)

ఈసందర్భంలో పలువురు అనుబంధ ప్రశ్నలు వేయడానికిలేచారు, కుద్దా గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఒకరు ఎవరో యు జి సి. అధ్యక్షుడే రాజకీయాల్లో పాల్గొనని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడుగా ఎందుకు వ్యవహరించరాదు అని ప్రశ్నించారు. స్పీకర్ అనుబంధ ప్రశ్నల్ని ఖాతరు చేయలేదు. శ్రీ రఘునాథసింగ్ యు. జి. సి. అధ్యక్ష పదవిపై అరగంటచర్చ జరుపాలని సూచించారు. అయితే చర్చకు ఎలా అభ్యర్థించాలో ఆ పద్ధతి మీకుతెలుసుకదా అనిస్పీకర్ అన్నారు.

సరిహద్దులలో లోకసహాయక సేనకు శిక్షణ

ఇండియా - చైనా సరిహద్దులలో మన సేనలకు తోడ్పాటుగాఉండేటట్లు స్థానిక దళాల్ని తయారుచేస్తారాఅన్న శ్రీ ఎ. ఎస్. సారథి ప్రశ్నకు రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ జవాబిస్తూ పునర్నిర్మింపబడుతున్న లోకసహాయక సేన పథకంలో సరిహద్దులో శిక్షణ ఇచ్చే అవకాశం కల్పించబడుతున్నదన్నారు.

రైళ్ళలో నేరాలపట్ల అసంతృప్తి

ఇటావా-తండ్ల స్టేషన్ల మధ్య ఇటీవల గుడ్సు రైలుదోపిడీ సంఘటనను డిప్యూటీ రైల్వేల మంత్రి షానవాజ్ ఖాన్ నేడు లోకసభలో ప్రకటించగా పలువురు సభ్యులు రైళ్ళలో నేరాల నిరోధానికి తీసుకుంటున్న జాగ్రత్తా చర్యలపట్ల తీవ్ర అసంతృప్తి వెల్లడించారు. రైల్వేల్లో భద్రతకోసం అధికంగా జాగ్రత్తాచర్యలు గైకొనాలని శ్రీ మహావీర్ త్యాగి సూచించారు,

షానవాజ్ ఖాన్ జవాబిస్తూ ఇలాంటి నేరాల్ని నిరోధించడానికి సాధ్యమైనన్ని చర్యలూగైకొంటూ నే ఉన్నామనీ తీసుకోవలసిన జాగ్రత్తల్ని గూర్చి ముఖ్యమంత్రితో చర్చించామనీ రాష్ట్రాల ఐ.జి పి లతో కూడా చర్చలు సాగాయనీ అవసరమనుకున్నచోట రైళ్లలో సాయుధ దళాలకూడా ఉంచుతున్నామనీ వివరించారు.

ప్రపంచవ్యవసాయ ప్రదర్శనం లెక్కలు

పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి స్పీకర్ ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనకు సంబంధించిన లెక్కల సరిచూచి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తనరిపోర్టును సభకు అందచేయాలని లోకసభ స్పీకర్ శ్రీ అనంత శయనం అయ్యంగార్ నిన్న ఆదేశించారు. భారత కృషిక్ సమాజ్ నిర్వహించిన ఈ ప్రదర్శనకు వ్యవసాయ మంత్రి డాక్టర్ దేశ్‌ముఖ్ ఛైయిర్మన్.

జహీరాబాదులో స్మాల్ సేవింగ్స్ ఉద్యమం

హైదరాబాద్, ఏప్రిల్ 2

చిన్న మొత్తాలపొదుపుఉద్యమానికై నిర్ణయింపబడినది. 60 వేలరూపాలు జహీరాబాద్ తాలూకా అధిగమించినది. ఇక్కడ రు. 80 వేలు సేకరింపబడినవి. అనగా నిర్ణయింపబడిన మొత్తంకన్నా రు. 20 వేలు అధికంగా వసూలు చేయబడినది.

శ్రీ మంగళ్‌దాస పక్వాసా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఈనెల మూడోవారం నుండి పదివారాలపాటు విదేశపర్యటనకు వెళ్ళుతున్న మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజఒడయర్ స్థానే తాత్కాలిక గవర్నరుగా శ్రీమంగళదాస్ పక్వాసా నియమింపబడ్డారు.

హోంగార్డు సంస్థ

గ్రామాలకు కూడా విస్తరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

హోంగార్డు సంస్థకు యిప్పుడు రెండుశాఖలుండగలవు. ఒకటి నగర ప్రాంతానికీ, రెండవది గ్రామ ప్రాంతాలకూ విడివిడిగా వుంటాయి. హోంగార్డు పథకాన్ని గ్రామాలకు విస్తరింపచేసి అవసరమైనచోట్ల గ్రామదళాలను నెలకొల్పవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమైనది.

వరదలు, అంటు జాడ్యాలు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలూ సంభవించినప్పుడు ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం ప్రతి రాష్ట్రంలోనూ హోంగార్డు దళాలు నెలకొల్ప బడుతున్నాయి. అవి స్వచ్ఛంద దళాలు. అట్టి సందర్భాలలో వ్యక్తుల రక్షణ, ఆస్తులరక్షణ, శాంతి భద్రతల రక్షణ మొదలైన విధి బాధ్యతలను వారు నిర్వహిస్తారు.

ఇటీకాల రాజా అస్తమయం

హైద్రాబాద్, ఏప్రిల్ 2

కరీంనగరు రాష్ట్రములోయిటికాల రాజాగారు శ్రీ చెన్నమనేని వెంకట నరసింహారావు తమ యాభై తొమ్మిదవ సంవత్సరమున హైదరాబాదులో హిమాయతునగరమున తమ స్వగృహములో నిన్న ఉదయం అస్తమించారని తెలుపుటకు చింతిల్లుచున్నాము. వీరు గాంధి మహాత్ముని సిద్ధాంత అభిమానులు. అపార ఉదార స్వభావులు, నిరాడంబర జీవితులు. వీరు ముఖ్యముగా అనేకవిద్యాధార్మిక సంస్థలకు దానము చేసిన ధార్మికులు. వీరికి భార్యఎనిమిదిమంది పిల్లలుకలరు.

.....

దేశ్ముఖ్ దంపతుల జపాన్ పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

మూడువారాలపాటు జపాన్‌లో పర్యటించేనిమిత్తం విశ్వవిద్యాలయాల గ్రాంట్సు కమిషన్ అధ్యక్షుడు శ్రీ చింతామణి దేశ్‌ముఖ్, కేంద్ర సాంఘికసంక్షేమబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ నేడు బయలుదేరి వెళ్ళారు. తిరిగివస్తూ వారు థాయిలాండ్‌కూడ వెడుతారు.

దోపిడీ విధానమును నిర్మూలించుటకు !

నవకేతన్ వారు
సమర్పించిన ఉత్తమ చిత్రము

కాలాబజార్

తా॥ దేవానంద్, వహీదారెహమాన్, నందా, విజయానంద్, చేతన్‌ఆనంద్, కిషోర్ సాహు, హెలెన్.

రచన & దర్శకత్వం: విజయానంద్.

సంగీతం: ఎస్. డి. బర్మన్.

లిబర్టీ & కమల్
హైదరాబాద్. హైదరాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

మజ్లీయ
శ్రీ ప్రభాత్ - నిజామాబాద్.
శ్రీ బాలాజి పిక్చర్స్ విడుదల.

(Nima)

పరిశ్రమలద్వారా విదేశ మారకం అభివృద్ధి

భారత ప్రభుత్వం యికముందు శ్రద్ధవహిస్తుందని శ్రీ లాల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఎగుమతి అభివృద్ధిశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ కె. బి. లాల్ నేడిక్కడ ఎగుమతి అభివృద్ధిపై జరిగిన ఒక గోష్ఠిలో మాట్లాడుతూ పరిశ్రమలద్వారా విదేశ మారకాన్ని పెంపొందించుకోవాలనే అంశంపై యికముందు ప్రభుత్వం ఎక్కువశ్రద్ధ చూపుతుందన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో విదేశీ మారకాన్ని ఎగుమతులద్వారా సంపాదించేదైతేనే ప్రయివేటు పరిశ్రమకు లైసెన్సు యివ్వడం జరుగుతుందన్నారు.

ఇతర రంగాల్ని నిర్లక్ష్యంచేసి పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం విదేశ మారకాన్ని వినియోగిస్తూ వచ్చిందని శ్రీ లాల్ అన్నారు.

రాజ్యసభ సభ్యుడు శ్రీ నరోత్తమరెడ్డి రాజీనామా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నుకోబడిన శ్రీ నరోత్తమరెడ్డి పి. సి. సి. అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. ఈ రాజీనామా 1960 మార్చి 5 నుంచి అమలులోకి వస్తుంది.

1961 జనాభాలెక్కలకు రు. 21 లక్షల ఖర్చు

రాష్ట్రప్రభుత్వంభరిస్తుందట

హైదరాబాద్, ఏప్రిల్ 2

1961 జనాభాలెక్కలవలన రాష్ట్ర ప్రభుత్వ ఖజానానుండి రు. 21 లక్షల ఖర్చవుతుంది.

రాష్ట్రం 55,000 మంది ఎన్యూమరేటర్లను, 11,000 మంది సూపర్వయిజర్లనూ నియమించవలసిఉంది. ఎన్యూమరేటర్లను ప్రాథమికోపాధ్యాయులనుండి తీసుకొంటారు. గ్రామాధికార్లు, యితర అనధికారులు కూడా సహాయంచేస్తారు.

24 వ వారము



సాగర్ - హైద్రాబాదు
సెలెక్ట్ - బొల్లారం

ఆటలు: 2-00, 6-00, 9-45 గం॥
13 వ వారం: సుందర్ -ఖమ్మం
3 వ " కృష్ణ-సూర్యాపేట
2 వ " రాధాకృష్ణ-మహబూబునగర్..

ఈస్ట్ ఇండియా రిలీజ్.
(Trupix)

8-4-60 విడుదల

తన అపూర్వ కళాసృష్టితో ప్రపంచ సాహిత్య రంగంలో చిరంజీవిగా నిలచిన

"మహా కవి కాళిదాసు" గాథ



(తెలుగు)

—: తారాగణం :—

* నాగేశ్వరరావు
* శ్రీరంజని
* రాజసులోచన
* రేలంగి
* రంగారావు
* లింగమూర్తి
* కుచలకుమారి.

దీపక్ ప్యారడైజ్
హైద్రాబాదు. సికింద్రాబాదు.
ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥
రామా - వరంగల్.

(Nima) నవయుగ రిలీజ్.

అతిత్వరలో విడుదల

కవి కాళిదాసు యొక్క కళానైపుణ్యమును చూడండి.



సింధూ ఫిలిమ్స్ వారి

* కవి కాళిదాస్ *

(హిందీ)

(టెక్నికలర్‌లో డ్యాన్సులు చూపబడును.)

తా॥ భారత్ భూషణ్, నిరూపరాయ్, అనితాగుహ, సప్రూ, సత్యజిత్ చటర్జీ.

దర్శకత్వం అండ్ సంగీతం:
ఎస్. ఎన్. త్రిపాఠి.

మీ అభిమాన థియేటర్లలో

(Nima) శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.